నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 2. జూన్ 2024 | 16 పేజీలు


- అత్యధిక భక్తులచే ఆరాధించబడే దైవం ఆంజనేయస్వామి
- భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, ఆకు పూజలు
- గొప్ప వ్యాకరణ శాస్త్ర పండితుడు
- సూర్య భగవానుని వద్ద విద్య నేర్చుకున్న హనుమంతుడు
- భావితరాలకు మార్గదర్శకుడు హనుమాన్



# జై హనుమాన్

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శనివారము ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆంజనేయస్వామి, శ్రీ కోదండ రామస్వామి ఆలయాలలో చేపట్టిన హనుమాన్ జయంతి వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. భగవంతుడి కృపకు పాత్రులు అయ్యారు. అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రాల మధ్య వేడుకలు అంబరాన్నంటాయి. భక్తులతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. ప్రముఖులు కూడా వేడుకల్లో పాల్గొని భగవంతుడి కృపకు పాత్రులు అయ్యారు. పంచామృతాలతో నిర్వహించిన అభిషేకాల్లో పాల్గొనటం తమకెంతో పుణ్యాన్ని ప్రసాదించిందని భక్తులు పేర్కొన్నారు.

16లో...



# పదేళ్ల పండుగకు సిద్ధం

- జాతీయ జెండాలను ఆవిష్కరించనున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు
- నేడు తెలంగాణ గేయం జాతికి అంకితం
- అప్పులు పెరిగిన పలు రంగాల అభివృద్ధి
- మరింత అభివృద్ధి వైపు అడుగులు
- నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహణ

**ప్రభాతవార్త, సూర్యాపేట :** సుదీర్ఘకాలం అలుపెరగని పోరాటం. మూడు కోట్ల ప్రజల ఆకాంక్ష ఆరు దశాబ్దాలు పట్టుదలతో దశలవారీగా పోరాటాలు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో ప్రాణ త్యాగాలు, ఊవెత్తిన ఎగిసిన ఉద్యమానికి నిలువెత్తు సాక్ష్యం. తొలి, తుది, మలిదశ పోరాటాల్లో ఎందరో త్యాగమూర్తులు ప్రాణాలను లెక్కచేయకుండా ఉద్యమించారు. వారి త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశ పటంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది. నేడు 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభ తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది అప్పుడు కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ తెలంగాణ. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా అధికారికంగా రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహిస్తుంది.

2వ పేజీలో...




# విద్యార్థుల నమోదు పెంపే లక్ష్యం

- బడిబాట షెడ్యూల్ విడుదల చేసిన ప్రభుత్వం
- మూతబడిన పాఠశాలలను తెరిచేందుకు చర్యలు
- పాఠశాలల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రచారం
- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట

16 లో..

**కోదాడ ప్రభాతవార్త:** నూతన విద్యా సంవత్సరం 2024-25 జూన్ 12 నుండి ప్రారంభం కానున్నది. సుమారు 45 రోజుల వేసవి సెలవుల అనంతరం సర్కార్ బళ్ళు తెరుచుకోనున్నాయి. ఈ నేపథ్యంలో సర్కారు బళ్ళలో నమోదును పెంచేందుకు ప్రభుత్వ విద్యారంఆన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం బడిబాట ప్రత్యేక కార్యాచరణ షెడ్యూల్‌ను జారీ చేసింది. సుమారు పక్షం రోజులపాటు అధికారులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులను భాగస్వాములు చేస్తూ ఇంటింటికి తిరిగి విద్యార్థుల నమోదును నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది.



**భువనగిరి, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లాలో వ్యవసాయ రైతాంగానికి సాగునీటి వనరులకు పెద్ద దిక్కు అయిన చెరువు, కుంట శిఖం భూములు అనేక గ్రామాల్లో రియాల్టర్ల గుప్పిట్లోకు వెళ్తున్నాయి. ఇందుకు నిలువెత్తు నిదర్శనం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి ఊరచెరువే అందుకు నిలువెత్తు నిదర్శనం. భువనగిరి మండలంలో 29 గ్రామాలు ఉండగా 8672.13 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఇందులో సుమారుగా 6 ఎకరాల పైచిలుకు భూములు ప్రజల అవసరాల నిమిత్తం ప్రభుత్వం పంపిణీ చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా కోట్లాది రూపాయలు విలువ చేసే చెరువు, కుంట శిఖం భూములు రియాల్టర్ల గుప్పిట్లోకు వెళ్ళి కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నా.. అటు వైపు ఇరిగేషన్ శాఖ, ఇటు రెవెన్యూ శాఖ దృష్టి సారించకపోతుండడంతో నీటి వనరులు ఆనవాళ్ళు కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. యాదాద్రి జిల్లా పరిధిలో 17 మండలాల పరిధిలో గల 421 గ్రామపంచాయతీల్లో వేలాది చెరువు కుంటలు ఉన్నాయి.

వివరాలు 2 లో..

- ఆనవాళ్ళు కోల్పోతున్న నీటి వనరులు
- దృష్టి సారించని ఇరిగేషన్ రెవెన్యూ శాఖ
- నిద్రావస్థలో అధికార యంత్రాంగం
- అయోమయంలో అన్నదాతలు

# రియల్టర్‌ల గుప్పిట్లో చెరువు శిఖం భూములు



# రియల్టర్ల గుప్పిట్లో చెరువు శిఖం భూములు



మొదటి పేజీ తరువాయి

ఇందులో బొమ్మలరామారం మండలంలో 85 చెరువులు ఉండగా, 4751 విస్తీర్ణం, తుర్కపల్లి మండలంలో 130 చెరువులు ఉండగా 5352 ఎకరాల విస్తీర్ణం, గుండాల మండలంలో 87 చెరువులు ఉండగా 4280 ఎకరాల ఆయకట్టు, వలిగొండ మండలంలో 135 చెరువులు ఉండగా 8552 ఎకరాలు, భువనగిరి మండలంలో 83 చెరువులు ఉండగా 9210 ఆయకట్టు, ఆత్మకూరు మండలంలో 80 చెరువులు ఉండగా 2808 ఎకరాల ఆయకట్టు, మోత్కూరు మండలంలో 116 చెరువులు ఉండగా 3066 ఎకరాల ఆయకట్టు, ఆలేరు మండలంలో 83 చెరువులు ఉండగా 3372 ఎకరాల ఆయకట్టు, రాజాపేట మండలంలో 74 చెరువులు ఉండగా 3236 ఎకరాల ఆయకట్టు, బీబీ నగర్ మండలంలో 45 చెరువులు ఉండగా 5207 ఎకరాల ఆయకట్టు, భూధాన్‌పోచంపల్లి మండలంలో 50 చెరువులు ఉండగా 7100 ఎకరాల ఎకరాల ఆయకట్టు, అడ్డగూడూరు మండలంలో 40 చెరువులు ఉండగా 2135 ఎకరాల ఆయకట్టు, మోటకొండూర్ మండలంలో 70 చెరువులు ఉండగా 3152 ఎకరాల ఆయకట్టు విస్తీర్ణం ఉన్నట్లు అధికారుల గణంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా ప్రధానంగా నియోజకవర్గంలోనే అతిపెద్ద చెరువు అయిన తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువు లీకేజీ అయ్యి నెలలు గడిచిపోతున్నా మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. రాజాపేట మండలంలోని గుర్రారం చెరువు మద్దడి సక్రమంగా లేకపోవడంతో వచ్చిన నీరు వచ్చినట్లే వెళ్ళేపోయే ప్రమాదం దాపురించింది. దీనికి మరమ్మత్తులు చేయించడానికి సుమారు రూ.4కోట్ల నిధులు వినియోగించాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేసి చేతులు దులుపుకున్నారే తప్ప మరమ్మత్తు పనులు చేపట్టలేదు. రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం పెద్ద చెరువు సుమారు 20 ఎకరాల భూమి కబ్జాకు గురైంది. చౌటుప్పల్ మండలంలోని ఊరచెరువు 80 ఎకరాలు ఉండగా అందులో అన్ని ప్రభుత్వ కార్యాలయాలే నిర్మించడం గమనార్హం.





ఇందుకు సంబంధిత శాఖల అధికారులకు ఇరిగేషన్ శాఖ నోటీసులు పంపించడం మరో విశేషం. భువనగిరి మండలంలోని పెద్దచెరువు సుమారుగా 10 ఎకరాలు, ఒడాయిగూడెం ఊరచెరువు 5 ఎకరాల భూమిని కొంతమంది అన్యాక్రాతం చేశారని ఏకంగా ఇరిగేషన్ శాఖ అధికారులు లిఖితపూర్వకంగా నివేదికలు పంపించినా కబ్జాదారులు అవేమి పట్టించుకోకుండా కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై చెరువు శిఖం భూములను అమ్ముకుంటున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోనే కోట్లాది రూపాయల విలువ చేసే చెరువు శిఖం భూములు దర్జాగా రియలేస్టేట్‌లు ఆక్రమించుకుని తమ వ్యాపారాలను మూడు పువ్వులు, ఆరు కాయలుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై దృష్టి సారించి అక్రమార్కులపై కొరడా ఝులుపించాల్సిన అధికార యంత్రాంగం సైతం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గుండాల మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో 351 సర్వేనెంబర్‌లో 280.09 చెరువు శిఖం కింద భూములు ఉంటే అందులో వంద ఎకరాల భూమి అన్యాక్రాతం అయింది. అయినా అటువైపు సంబంధిత అధికారులు దృష్టి సారించడం లేదు. అదేగ్రామంలో అవసలవాణికుంట శిఖం భూములను కొంతమంది ఆక్రమించుకుని నీటిలో కుంటలో నీరు నిల్వ ఉండకుండా అలుగును ధ్వంసం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఈ కుంటలోకి వచ్చిన నీరంతా వృధాగా వెళిపోయే పరిస్థితి దాపురించింది. ఇదిలా ఉండగా ఇదే మండలంలోని వెల్మజాల,






వస్తాకొండూర్, బండకొత్తపల్లి, మరిపడిగ, గుండాల, తుర్కలాషాపురం తదితర గ్రామాలలో చెరువు, పుట్టశిఖం భూములు భారీ ఎత్తున అన్యాక్రాంతం అయినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాగునీటి వనరులకు పెద్ద దిక్కు అయిన చెరువు పుట్టలను కాపాడుకోవాల్సిన అధికార యంత్రాంగం కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కు అయినందునే సాగునీటి ఆనవాళ్ళు కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, స్థానిక వ్యవసాయ రైతాంగం ఆరోపణలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వం చెరువు, పుట్టశిఖం భూములను ఆక్రమణ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని కొరడా ఝులుపించాలని స్పష్టమైన ఆదేశాలు ఉండగా అధికారుల కళ్ళెదుటనే ఆక్రమణకు గురవుతున్నా సంబంధిత శాఖ అధికారులు అటు వైపు దృష్టి సారించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల కొంతమంది చెరువు శిఖం, పుట్టశిఖం భూములను ఆక్రమించుకుని అక్రమ కట్టడాలు చేపడితే మోత్కూరు మండలానికి చెందిన సామాజిక కార్యకర్త సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇదిలా ఉంటే అక్రమ కట్టడాలను తొలగించడంతో పాటు అందుకు బాధ్యులైన వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు సైతం కీలక ఆదేశాలు జారీ చేసిన సంఘటనలు సైతం ఉన్నాయి. అయినా యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక మండలాలలో చెరువులు, కుంటలు, ఒక వైపు భూస్వాములు, మరో వైపు రియలేస్టేట్ వ్యాపారులు దర్జాగా ఆక్రమించుకుని చెరువులను ఆనవాళ్ళు లేకుండా చేస్తున్న బాధ్యులపై ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే.

# పదేళ్ల పండుగకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి



ఏఐసీసీ అగ్ర నేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నేడు హైదరాబాదులో నిర్వహించే దశాబ్ది వేడుకలకు హాజరుకానున్నారు. భారీ ఎత్తున కార్యక్రమాల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. తెలంగాణ గేయాన్ని నేడు జాతికి అంకితం చేయనున్నారు. రెండున్నర నిమిషాల నిడివితో ఒక వెర్షన్, 13.30 నిమిషాల పూర్తినిడివితో మరో వెర్షన్ను రూపొందించారు. రెండున్నర నిమిషాల వెర్షన్ ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేందుకు వీలుగా మూడు చరణాలతో ఉంటుంది. రెండు వెర్షన్లను రాష్ట్ర గీతం గానే పరిగణించేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. నేడు తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి తుది నిర్ణయం జరగలేదు. శాసనసభలో చర్చించిన మీదటే నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా దశాబ్ది వేడుకలు ఆయా జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు సిద్ధం చేశారు. కలెక్టర్ కార్యాలయాల్లో కలెక్టర్లు జాతీయ జెండాలను ఎగరవేయనున్నారు. మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీపీలు, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో కలెక్టర్లు జాతీయ జెండాలను ఎగరవేయనున్నారు. మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీపీలు, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌లు జాతీయ జెండాలను ఎగరవేయనున్నారు. గ్రామపంచాయతీల సర్పంచుల పదవీ కాలము ముగిసిన నేపథ్యంలో గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అతధికారులు జాతీయ జెండాలను ఎగరవేయాలని ప్రభుత్వము ఆదేశాలు జరీ చేసింది. ప్లాస్టిక్ జాతీయ జెండాను మాత్రమే ఉపయోగించవద్దని సూచించింది. రెండు గ్రామపంచాయతీలకు ఒకే పంచాయతీ కార్యదర్శి ఉంటే ఒకచోట కార్యదర్శి జాతీయ జెండాను ఎగరవేస్తే మరోచోట ప్రత్యేక అధికారి జెండాను ఎగరవేయాల్సి ఉంటుంది. ఈ మేరకు ఆయా మండలాల్లో అధికారులు ఏర్పాట్లు అన్ని సిద్ధం చేశారు. ఇది ఇలా ఉండగా దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధిని పరిశీలిస్తే పలు రంగాల్లో దూసుకుపోతుందని అనడంలో సందేహం లేదు. రాష్ట్రం అప్పుల్లో



ఉన్నప్పటికీ పలు రంగాలు అభివృద్ధి చెందాయి. ఈ క్రమంలో ఎన్నో విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. అయినప్పటికీ 10 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు శతవిధాలా ప్రయత్నిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత దాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం ముందు వరుసలో నలిచింది. 2014లో తెలంగాణలో 99.33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగా పదేళ్ల తర్వాత 2.48 కోట్ల టన్నులకు చేరింది. వివిధ పంటలకు సంబంధించి సాగు విస్తీర్ణం 1.31 కోట్ల ఎకరాల నుంచి 2022-23 నాటికి 2.38 కోట్ల ఎకరాలకు చేరింది. వరి సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణము తదితర పథకాలు ప్రయోజనాన్ని కల్పించాయి. ఉచిత విద్యుత్తు, రైతు భీమా, రైతుబంధు, రైతు వేదికలు, భూ రికార్డుల ప్రక్షాళన తదితర కార్యక్రమాలు వ్యవసాయ రంగ అభివృద్ధికి బాటలు వేశాయి. విద్యుత్ రంగం కూడా కొంత మేరకు అభివృద్ధి జరిగింది. సౌర విద్యుత్తు, పవన విద్యుత్ అందుబాటులోకి తెచ్చారు. విద్యుత్ రంగ అభివృద్ధి విషయంలో విమర్శలు క ఊడా వచ్చిన దాఖలాలు ఉన్నాయి. ఆసరా పించన్లు పెరిగాయి. పెద్ద సంఖ్యలో గరుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారు. పలు సంక్షేమ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయటంతో ఎంతో మంది పేద విద్యార్థులకు రెసిడెన్షియల్ విద్య అందుబాటులోకి వచ్చింది. వాటిని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారు. వైద్య రంగం కూడా అభివృద్ధి బాటలో ఉంది. పల్లె, పట్టణ దావకానాల ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రులను గ్రేట్ చేయడము, వైద్య కళాశాలలను జిల్లా కేంద్రాల్లో ప్రారంభించడం, ఎంబీబీఎస్ సీట్లను పెంచటము మరెన్నో కార్యక్రమాలను అమలు చేయడంతో వైద్యరంగము ముందుకు సాగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడ వైద్య రంగాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తుంది. ఐటీలో కూడా తెలంగాణ అభివృద్ధి అడుగులు వేస్తుంది. దేశంలో సిలికాన్ ర్యాలీగా పేరు ఉన్న బెంగళూరు నో అధికమించి హైదరాబాద్ ఐటిలో ముందుకెళ్తుంది. అంతర్జాతీయ సంస్థలు ముందుకు వచ్చి హైదరాబాదులో తమ కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నాయి. దీంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఐటి అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టి సారించింది. అప్పుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి అభివృద్ధి వైపు అడుగులు పడేలా కాంగ్రెస్ ప్రభుత్వము మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టింది. గత పథకాలను అమలు చేస్తూనే మరికొన్ని పథకాలు ప్రజలకు చేరువయేలా రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపేందుకు సాగుతుంది. దశాబ్ద కాలంలో రాష్ట్రంలో గత ప్రభుత్వము ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయగా, అంతకు రెట్టింపుగా కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయగా, అంతకు రెట్టింపుగా కాంగ్రెస్ ప్రభుత్వము పథకాల అమలు లక్ష్యంగా ముందుకెళ్తుంది. బీఆర్ఎస్ కూడా ముడు రోజులపాటు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంది. దశాబ్ది ఉత్సవాలను ఒకవైపు అధికార పార్టీ, మరోవైపు ప్రతిపక్ష పార్టీలు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు, అందర్నీ భాగస్వామ్యం చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంగా అడుగులు వేస్తున్నియి.

# రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ సిసి మృతి



*పెన్‌పహాడ్,1జూన్,ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ కమ్యూనిటీ కోఆర్డినేటర్ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అనంతారం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఐతరాజు చెన్నయ్య(49) మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో గత 21 సంవత్సరాలుగా కమ్యూనిటీ కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తూ ఉన్నారు. విధుల్లో భాగంగా శుక్రవారం కార్యాలయానికి విచ్చేసి విధులు ముగించుకుని సాయంత్రం తన ద్విచక్రవాహనంపై వెళతుండగా, పెన్‌పహాడ్ దోసపహాడ్ రహదారిపై మార్గమద్యలో గేదెలు అడ్డురావడంతో వాహనంపైనుండి పడిపోయి స్పృహ కోల్పోయాడు. 10 గంటల వరకు ఎవరూ గమనించకలేదు. అదే సమయంలో రహదారిపై వెళుతున్న గ్రామానికి చెందిన మామిడి శ్రీరాములు ,మేకల భద్రయ్య అనే వ్యక్తులు చెన్నయ్యను గమనించి 108 ద్వారా సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య ప్రవీణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. చెన్నయ్య మృతి పట్ల తోటి ఉద్యోగులు, మహిళా సంఘాలవారు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### అధికారులు సంతాపం

మండల పరిధిలోని అనంతారం గ్రామానికిచెందిన సర్ఫ్ శాఖలో సిసిగా విధులు నిర్వహిస్తున్న ఐతరాజు చెన్నయ్య రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ శనివారం మృతి చెందడంతో ఆయన మృతి పట్ల డిఆర్‌డివో పిడి మధుసూదన్‌రాజు, ఎపిడి సురేష్, డిపిఎం ఆంజనేయులు



సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఎపిడిలు లక్ష్మినారాయణ, రత్తయ్య , రాజబాయ్, ఎపిఎం అజయ్ నాయక్, కర్ణాకర్, వెంకయ్య, మల్లేష్, మధుసూదన్, లక్ష్మి, మంజుల, శోభ, చందు నాయక్, సిబ్బంది ,తదితరులు ఉన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 1:*

హాలియా మున్సిపాలిటీలోని శ్రీ సీతారామచంద్రస్వామి సహిత శ్రీ భక్తాంజనేయస్వామి అలయంలో శ్రీ హనుమాన్ జయంతి మహోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా అంజనేయస్వామి అలయంలో తెల్లవారుజమున గణపతి పూజ, స్వస్థవాచనం, కలశ అవాహనం, ఉదయం 108 కలశములచే స్వామివారికి పంచామృతాభిషేకాలు, అలంకరణ అష్టోత్తరములచే తమలపాకులతో అర్చన, ప్రసాద వితరణ, నూతన అలయ నిర్మాణ నమూనా చిత్ర అవిష్కరణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించి. మధ్యాహ్నం భక్తులకు మహా అన్నదానం చేశారు. సాయంత్రం హాలియా పురవీధుల్లో డప్పు వాయిద్యాల నడుమ అంగరంగవైభవంగా శ్రీ హనుమాన్ శోభయాత్రను వైభవంగా నిర్వహించారు. హాలియా మున్సిపాలిటీ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్‌రెడ్డి అలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అలయ కమిటీ అధ్యక్షులు మేడేపల్లి మోహన్‌రావు, జిల్లా రైస్‌మిల్లర్స్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, ట్రెజరరీ రేపాల వెంకన్న, మాజీ మార్కెట్ చైర్మన్‌కాకునూరి నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, శ్రీను, బ్బ శ్రీనివాస్, మంచుకొండ శ్రీను, సుధాకర్‌రెడ్డి, చీదళ్ల లింగయ్య, వీరమళ్ల కృష్ణయ్య, వీరమళ్ల శ్రీను, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, సత్యనారాయణరెడ్డి, అర్చకులు రమణా చార్యులు, మురళి, వెంకటాచార్యులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపేటలో:** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి అలయంలో



హనుమాన్‌జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి, అంజనేయస్వామి మూల మూర్తులకు నవకలశ అభిషేకములు, అష్టోత్తర శతనామ పుష్ప పత్రి పూజ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా విశ్వక్సేన ఖరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, కంకణధారణ, మూర్తి కుంభఅవాహనం, నవలశం అభిషేకం తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించారు. కార్య క్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమ నరేందర్‌రెడ్డి, విశ్రాంత పీఈవో కీసరి యుగందర్‌రెడ్డి, పీఏసీఎస్ కొత్తపల్లి డైరెక్టర్ నల్లబోతు వెంకటయ్య, పేరూరు గోవిందు, దుబ్బాకుల సైదులు, రమేష్, నల్లబోతు కొండలు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 1 ప్రభాతవార్త*

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను చౌటుప్పల్ మండల వ్యాప_ంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్కారంలోని క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి 56వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కర్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అదే విధంగా నరాల బలహీనతల గల దివ్యాంగులకు 36 మందికి నెలకు సరిపడ నిత యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డి పేద ప్రజలకు దేవుడని, ఎంతో మందికి కూడు, గూడు కల్పించిన నాయకుడని, పేదలకు చేసిన సేవలను కొనియాడారు. త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో రాజగోపాల్‌రెడ్డికి యాదగిరి లక్ష్మీనర్సిహాస్వామి, మత్స్యగిరి లక్ష్మీనర్సింహాస్వామి, ఆంజనేయ స్వామి ఆశిస్సులతో మంత్రి పదవి వరించాలని కోరుకుంటూ హనుమాన్ జయంతి వేడుకల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, నారాయణపురం ఎంపంపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి వాంకుడోతు బుజ్జి, చౌటుప్పల్ వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మ వెంకటయ్య, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, బొడిగె అరుణ బాలక్రిష్ణ, అంతటి విజయ బాలరాజు, సందగళ్ల విజయ సతీస్, ఎండి.బాబా షరీఫ్, బండమీది మల్లేశం, కొర్రగోని లింగస్వామి, నాయకులు చెన్నగోని అంజయ్యగౌడ్, ఏపూరి సతీస్, మొగుదాల రమేష్, ఎండి.హన్నుబాయి, పాశం సంజయ్‌బాబు, గుండు మల్లయ్యగౌడ్, బొబ్బిళ్ల మురళి, బొంగు జంగయ్య, బత్తుల విప్లవ్, కంది భూపాల్‌ఎరడ్డి, జిల్లా వెంకటేశం, వరకాంతం జంగారెడ్డి, సురివి శ్రీను, కొలను శ్రీనివాస్‌రెడ్డి, కొండూరు వెంటకయ్య, చింతల సాయిలు, వీరమల్ల సత్తయ్య, గోశిక వినయ్, దేప రాజు, గుర్రం కొండల్, బక్క శ్రీనాధ్, మల్లేశం, శ్రీనివాస్, కొర్ర శ్రీను, పిల్లలమర్రి శ్రీనివాస్, సిద్దిపేట శేఖర్‌రెడ్డి, ఎండి.ఖయ్యూం, నర్సింమా, అచ్చయ్య, పందుల రాజేష్, రావుల స్వామి, యాస నరసింహారెడ్డి, నల్ల నరేందర్‌రెడ్డి, చింతల రవీందర్‌రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

# విజేందర్ ఆత్మహత్య కేసులో 9 మందిపై కేసు నమోదు

### ఆరుగురిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 1 ప్రభాతవార్త*

పిల్లను ఇచ్చిన అత్తా, మామ, వారి తాలూకా బంధువుల వేధింపులు తాలళేక యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన మృతి చెందిన ఓర్సు విజేందర్ మృతి చెందిన సంఘటనపై పోలీసుల ధర్యాప్తులో 9 మందిపై కేసు నమోదు కాగా శనివారం ఐదుగురిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ జగన్ తెలిపారు. మిగతా నలుగురిని సోమవారం రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు.

# కడుపు నొప్పితో వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, జూన్ 1 ప్రభాతవార్త*



కడుపు నొప్పితో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మిర్యాలగూడ టూటౌన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రమేష్(45)అనే వ్యక్తి సెంట్రింగ్ పనిచేస్తూ పట్టణంలోని సంతోష్‌నగర్‌లో రెండేళ్లుగా ఒంటరిగాఅద్దెకు ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా శుక్రవారం రాత్రి తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతుంటే స్థానికులు ఏరియా అసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు. వివరాలు తెలిసిన వారు సెల్: 8712670150, 9966498185కు సమాచారం అందించాలని టూటౌన్ సిఐ నాగార్జున తెలిపారు.

# వ్యవసాయ మోటర్లు చోరీ

*చిలుకూరు, జూన్ 01 ప్రభాతవార్త :*



మండలంలోని బెతవోలు ఆవాస గ్రామ సీతారాంతండ సమీపంలో పది వ్యవసాయ మోటర్లు చోరీకి గురైన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచెసుకుంది. బాదితులు తెలిపిన వివరాల ప్రకారం రణబోతు అమర్‌నాద్‌రెడ్డి, దేశబోయిన మల్లేష్, దేశబోయిన శ్రీను, గంగబోయిన కట్టయ్య, బానోత్ పాషా, బానోత్ వెంకటేశ్వర్లు, కేశగాని వీరయ్య, బెల్లంకొండ శంఖర్, బెల్లంకొండ అంజయ్యలకు సంబందించిన తమ వ్యవసాయ భూముల వద్ద ఉన్న మోటర్లను గుర్తు తెలియని వ్యక్తులు రాత్రిపూట దొంగిలించినట్లు వారు తెలిపారు. ఒక్కోక మోటరు విలువ సుమారు 35,000 వేల రూపాయల నుండి 40,000 వేల వరకుఉంటుందని తెలిపారు. ఇటి విషయం పై చిలుకూరు పోలీస్టేషన్‌లో బాదిత రైతులు పిర్యాద్ చేశారు. మోటర్లు దొంగిలిచిన వారిని పట్టుకొని తమకు న్యాయం చేయాలని రైతులు కొరారు.

# యువతి అదృశ్యం, కేసు నమోదు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 1 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో కుట్టు మిషన్ శిక్షణ కోసం వచ్చిన యువతి అదృశ్యమైందని కుటుంబసభ్యులు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ జి.ముత్తయ్య శనివారం తెలిపారు. సూర్యాపేట జిలా ్ల అర్వపల్లి మండలం లోయపల్లి గ్రామానికి చెందిన పల్లపు లచ్చయ్య కుమార్తె శ్యామల 20రోజుల క్రితం హుజూర్‌నగర్ పట్టణంలో ఉంటున ్న తన పెదనాన్న కుమార్తె లొడంగి విజయలక్ష్మి వద్ద ఉంటూ కుట్టు మిషన్ శిక్షణ పొందుతుందన్నారు. ఈ క్రమంలో మే 23న శ్యామల కుట్టు మిషన్ నేర్చుకునేందుకు సెంటర్‌కు వెళుతున్నానని చెపి ్ప వెళ్లి కనిపించకుండా పోయిందని తండ్రి వల ్లపు లచ్చయ్య ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో కేసు నమోదు చేసుకొని దర్యాపు_ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా హనుమాన్‌జయంతి వేడుకలు

**నడిగూడెం,జూన్01, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెం, బృందావనపురం గ్రామాల్లో శ్రీకోదండ రామస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు, ఆకుపూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలకు తరలి వచ్చి అభిషేకాల్లో పాల్గొని భగవంతుడి కృపకు పాత్రులయ్యారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మ, సాయికృష్ణమాచార్యులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. హనుమాన్ జయంతి ప్రాధాన్యతను తెలియజేశారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. హనుమాన్ చాలీసా పారాయణాన్ని పఠించారు. పలు దేవాలయాల్లో మూడు సార్లు మరికొన్ని దేవాలయాల్లో 11 సార్లు, హనుమాన్ చాలీసా పారాయణం



చేశారు. భక్తులు మొక్కులను సమర్పించుకున్నారు. అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లను చేశారు.

# కోదాడ వార్త



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**నడిగూడెం,జూన్01, ప్రభాతవార్త :**



నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే కేసులు పెడతామని మండల సీడ్ టాస్క్‌ఫోర్స్ టీం సభ్యుడు, మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా అటవీ శాఖ అధికారి వేమూరి సతీష్‌కుమార్ అన్నారు. శనివారం స్థానికంగా విత్తనాల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. విత్తనాల నిల్వలను పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని సూచించారు. విత్తనాలను కొనుగోలు చేసుకున్న రైతులు రశీదులు తీసుకోవాలని అన్నారు. రికార్డులను నిర్వహించాలని డీలర్లకు సూచించారు. నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసుకునే విషయంలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హేమమాలిని, మండల వ్యవసాయ శాఖ అధికారి రాజగోపాల్‌రావు, ఎస్సై అజయ్‌కుమార్, డీలర్‌లు పాల్గొన్నారు.

# పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**నడిగూడెం,జూన్01, ప్రభాతవార్త :**



అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాదాలు పాటించాలని, గడువు లోపు పనులు పూర్తి గావించాలని కోదాడ పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటయ్య కోరారు. శనివారం మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఎక్‌లాస్కాన్‌పేట, తెల్లబెల్లి, రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న పనులను తనిఖీ చేసి ఆయన మాట్లాడారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించే విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఇప్పటికే మండలంలో 8 పాఠశాలల్లో విద్యుత్ పనులు పూర్తి అయ్యాయని అన్నారు. రూ.25వేలు చొప్పున నిధులు మంజూరు చేశామని అన్నారు. విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఆధునిక పద్ధతిలో నల్లాలను ఏర్పాటు చేయాలన్నారు. సాగునీటి ప్లాట్‌ఫామ్స్ వద్ద టైల్స్‌ను వేయాలని అన్నారు. పనులు పూర్తి గావించగానే వెంటనే బిల్లులు చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ హర్ష, ఏఈ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ హనుమాన్ జయంతి

**చిలుకూరు, జూన్ 01 ప్రభాతవార్త :**



మండలకేంద్రంలోని పాత చిలుకూరు, బస్టాండ్ సెంటర్, కాలువ ఒడ్డున వేచి ఉన్న శ్రీ అభయాంజనేయ దేవాలయాలలో శనివారం శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయాలలో తెల్లవారు జామున గణపతి పూజ స్వామి వారికి పంచామృత అభిషేకాలు, అలంకరణ అష్టోత్తరములచే తమలపాకులతోఅర్చన, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు. వేకువజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆజనేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర వ్రహించారు. దేవాలయ కమిటీ వారు భక్తులకు అన్నదానం చెశారు.

# చంద్రబాబును కలిసిన రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు



**చిలుకూరు, జూన్ 01 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అమరారపు శ్రీమ్మనారాయణ హైదరాబాద్‌లోని చంద్రబాబును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో టిడిపి సర్పంచ్, ఎంపిటిసి, జెట్పిటిసి, అన్ని ఎన్నికల్లో పోటి చేయ్యాలని, తెలంగాణ రాష్ట్ర నాయకత్వం అనుబంద సంఘాల నాయకులతో చర్చించినట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**మునగాల ప్రభాతవార్త:**



హనుమాన్ జయంతి వేడుకలు పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో రామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఇటీవల దేవస్థానం ప్రహరీ మరమత్తులో బయల్పడిన పురాతన విగ్రహాలను పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి గణపతి పూజ, స్వస్థ వచనం, కలశములచే వారికి పంచ మృత అభిషేకాలు, అలంకరణ, అష్టోత్తరం లచే తమలపాకులతో అర్చన 108 పర్యముల హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది. 108 కొబ్బరికాయలుచే కార్యక్రమం నిర్వహించారు. ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. తొలుత సుప్రభాత సేవ, హనుమాన్ పతా విష్కరణ, అఖండ దీపారాధన, హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బుర్ర కృష్ణమాచార్యులు, బుచ్చి రామయ్య, ఆలయ అధ్యక్ష కార్యదర్శులు వీరస్వామి, అంజయ్య శర్మ, నల్లపాటి శ్రీనివాస్, ఎల్వీ ప్రసాద్, పివిడి ప్రసాద్, చలపతిరావు, ఉప్పల జానకి రెడ్డి, రజిత , సీతయ్య, సైదారావు, బోనాల వెంకటప్పయ్య, వెంకన్న, వెంకటేశ్వర్లు, నల్లపాటి నాగేశ్వరావు, వసంత కుమార్, శివ భక్త సమాజం, హనుమాన్ భక్త సమాజం, భక్త బృందం పాల్గొన్నారు.

# కొరత లేకుండా నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలి

**అనంతగిరి ప్రభాతవార్త:**

ఖరీఫ్ సీజన్ మొదలవుతున్నందున నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను రైతాంగానికి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందుల వల్ల రైతులు నష్టపోయిన సందర్భాల్లో షాపు యజమానితో పాటు ఆప్రాంత వ్యవసాయ శాఖ అధికారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల మూసివేతకు కారణం ప్రభుత్వ వైఫల్యమే

**-ఆర్థిక అసమానతలు పోవాలంటే ప్రభుత్వ బడులు నిలబడాలి**



**కోదాడ ప్రభాతవార్త:** విద్యార్థుల నమోదు లేక మూతపడే స్థితికి వస్తున్న ప్రభుత్వ విద్యా సంస్థలను నిలబెట్టే బాధ్యత ప్రజా ప్రతినిధులదే అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో తెలంగాణ పౌరస్ స్పందన వేదిక కోదాడ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పది ఏళ్లలో ప్రభుత్వ వైఫల్యంతో ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలోకి నెట్టివేయబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బడిబాటలో అందరూ భాగస్వాములై ప్రభుత్వ బడిని నిలపాలన్నారు. ప్రభుత్వ బడులు నిలబడాలని, చదువుల్లో అంతరాలు పోవాలని, అప్పుడే రాజ్యాంగంలో ఉన్న విధంగా ఆర్థిక అసమానతలు తగ్గుతాయన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు, పాఠశాలలు, కళాశాలల పరిరక్షణకు విద్యా, వైద్యం ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో తెలంగాణ పౌర స్పందన వేదిక అందరినీ భాగస్వాములు చేసి కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేప మంగా, జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి, కోదాడ ప్రాంతీయ అధ్యక్షులు వెంకటరమణ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి, టీఏపిఆర్‌పిఏ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి, యుటిఎఫ్ బాధ్యులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, జూన్ । ప్రభాతవార్త** మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంల పుట్టిన రోజు సందర్భంగా వారికి దీర్ఘాయువు, మునమ్ముందు మరిన్ని ఉన్నత పదవులు కలిగి ప్రజలకు మరిన్ని సేవలు చేసే విధంగా వారికి శక్తిని ప్రసాదించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసిద్ధ శైవక్షేత్రం పానగల్లు ఛాయా సోమేశ్వరాలయంలో ప్రత్యేక అభిషేక, పూజార్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఔరవాణి నాయకులు నడిగోటి శేఖర్, ముక్కముల నాగరాజు, ముప్పిడి రవి, ఉద్యమ నాయకులు సింగం నరసింహా యాదవ్, శివరాత్రి మహిపాల్, ముక్కమల సైదులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా హనుమాన్ విజయోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 1 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గురువారం హనుమాన్ విజయోత్సవ ర్యాలీలు కన్నుల పండుగగా నిర్వహించారు. మున్సిపాలిటీలోని పాటిమీది ఆంజనేయ స్వామి దేవస్థాన కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఆలయ కమిటీ అధ్యక్షులు సందగళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఊడుగు రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల విప్లవ్, మునుకుంట్ల సత్యనారాయణ, కుక్కల నర్సింహా పెద్ద సఖ్యలో హనుమాన్ భక్తులు తదితరులున్నారు. అదే విధంగా పెరుమాళ్ల ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గణపతిపూజ, స్వామి వారి అభిషేకం, అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, ఆలయ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాసచారి, కోశాధికారి పోలోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అన్నమోని చంద్రయ్య, కొలను రాందాస్, దేప రాజు, పబ్బు రాజు, ముత్యాల భూపాల్‌రెడ్డి, మొగుదాల రమేష్, పెద్దగోని రమేష్, సందగళ్ల సతీష్, ఉబ్బు వెంకటయ్య, చింతల



రాజు, బోయ దేవేందర్, మంచికంటి భాస్కర్, దేప రాజు, మూల సుదీర్, శ్వేతా, ప్రియాంక, కె.రాజగోపాల్, లావణ్య, గోశి సంతోష్, ఎన్నం బాలరాజు, దోర్నాల పద్మరుషి, సుంకి రవి, కర్నాటి జనార్ధన్, కలకుంట్ల శివ, గజ్జల రాజు, రుద్ర యాదగిరి, విశ్వనాధుల శంకరాచారి, ఎక్కలదేవి శివకుమార్ సూర బూమేష్ తదితరులున్నారు.

# పరిశ్రమల స్థాపనకు సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి

**– మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి**

*నల్లగొండ అర్బన్, జూన్ 01, ప్రభాతవార్త :*

విద్యావంతులైన నిరుద్యోగ యువతి, యువకులు ప్రభుత్వం నుండి లభించే చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమల స్థాపన కోసం సబ్సిడీలు, ఐటీ రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మడి మెహన్ రెడ్డిలు అన్నారు. శనివారం ఐటి హబ్‌లో ఫైనాన్షియల్ టెక్నాలజీ స్టార్ట్ అప్ కంపెనీ ఆప్టిమెంటర్ ఐటీ కంపెనీని ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో ఐటీ అభివృద్ధి కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్వరలో ఐటి కంపెనీలను నల్లగొండకు తీసుకురానున్నారని అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ కొల్లోజు రామారావు మాట్లాడుతూ విద్యావంతులైన నిరుద్యోగ యువతి, యువకులు కేంద్ర ప్రభుతనం నుండి లభించే చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ కమ్ టాక్స్ ఆఫీసర్ దాస్య నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ రమేషన గౌడ్, కౌన్సిలర్లు శంకరయ్య, ఉట్కూరి వెంకట్ రెడ్డి, న్యాయ సలహాదారులు నాగారం అంజయ్య, చార్టెడ్ అకౌంటెంట్ ఆకాష్, యాదగిరి రెడ్డి, మహేష్, సత్తిరెడ్డి, గిరిధర్ రెడ్డి, ఉదయశ్రీ, రజిత, రేణుక, అశోక్ పాల్గొన్నారు.



## నేను ప్రమాదకారిని ఈ గుంతను పూడ్చండి

**: సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్**


*బీబీనగర్, జూన్ 1 ప్రభాతవార్త*



బీబీనగర్ పట్టణ కేంద్రంలోని బ్రాహ్మణపల్లి చౌరస్తా సెంటర్ మూల మలుపులో నాగిరెడ్డిపల్లికి పోయే రోడ్డు ప్రమాదకరంగా ఉన్న రోడ్డు గుంతను పూడ్చాలని శనివారం సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ప్రమాదకరంగా ఉన్న రోడ్డు గుంతను వెంటనే పూడ్చాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీబీనగర్ నుంచి నాగిరెడ్డిపల్లి పోయే బ్రాహ్మణపల్లి చౌరస్తా మూల మలుపు ఉండడంతో రోడ్డు గుంతలు పడి కంకర తేలి ఉన్న గుంతను నెలలు గడుస్తున్నా అధికారులు పటిటంచుకునే పరిస్థితి లేదన్నారు. మూల మలుపులో రోడ్డు ప్రమాదకరంగా మారింత ఇరుకు ఉండటం వల్ల ఒకరి వాహనం వస్తే మరొక్క వాహణం వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. గతంలో కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా కంకర తేలి గుంతలు పడ్డాయని, వెంటనే సరి చేసి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, నాయకులు నోముల ఎల్లారెడ్డి, నోముల బస్వారెడ్డి, చిలుకయ్య, రాజిరెడ్డి, వల్లపు వెంకటరావు తదితరులున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

*బీబీనగర్, జూన్ 1 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి అరిగె పోచయ్య, నాయకులు బాషబోయిన పెంటయ్య, వాకిటి సంజీవరెడ్డి, రంగా కృష్ణవేణి గోపాల్‌గౌడ్, బండమీది శ్రీరామ్, దేశం శ్రీకాంత్, పంజాల ఆంజనేయులు, మీసాల నరసింహా, వెంకటేశం, నర్సింహా తదితరులున్నారు.

## ఎమ్మెల్యే వేములకు జన్మదిన శుభాకాంక్షలు

*చౌటుప్పల్, జూన్ 1 ప్రభాతవార్త*

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినం సందర్భంగా హైంద్రాబాద్ నుంచి నకిరేకల్‌కు వెళ్తున్న సమయంలో చౌటుప్పల్‌లో శనివారం షాలువా కప్పి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, చేనేత విభాగం సీనియర్ నాయకులు పిల్లలమర్రి శ్రీనివాస్, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, పబ్బు రాజుగౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సిద్దపేట శేఖర్‌రెడ్డి, పాశం సంజయ్‌బాబు, పిల్లలమర్రి యాదగిరి, గోశిక రవి, కోడి కృష్ణ తదితరులున్నారు.



## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా హోమం

*నల్లగొండ అర్బన్, జూన్ 01, ప్రభాతవార్త :*



హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం నల్లగొండ పట్టణం 28 వార్డ్ హనుమాన్ నగర్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన హోమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో వర్షాలు సమృద్ధిగా పడి ప్రజల సుఖ సంతోషంగా ఉండాలని శ్రీ అభయాంజనేయ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమలో, కౌన్సిలర్ బోజ్జ శంకర్, 12 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మామిడి కార్తీక్, యువజన కాంగ్రెస్ నాయకులు పాదం అనిల్, రంజీత్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్ఆర్‌పీ ధరలకు విత్తనాలను విక్రయించాలి

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 1:*



సీడ్స్ డీలర్లు ఎమ్ఆర్‌పీ ధరలకే విత్తనాలను విక్రయించాలని అనుముల మండల వ్యవసాయాధికారి సరిత, హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డిలు తెలిపారు. శనివారం కొత్తపల్లి రైతు వేదికలో డివిజన్ డీలర్లు హాలియా, పెద్దవూర, నిడమనూరు, త్రిపురారం, గుర్రంపోడు, తిరుమలగిరి మండలాల డివిజన్ స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు లైసెన్స్ కలిగిన వారి వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, ఇచ్చిన సీడ్ బిల్లులను సీజన్ అయ్యేంత వరకు భద్రపరుచుకోవాలని రైతులకు తెలియజేశారు. డీలర్లు స్టాక్ రిజిస్టర్‌ను అప్‌డేట్ చేసుకోవాలని, రైతుల వారిగా వివరాలను నమోదు చేసుకోవాలని, డీలర్లు కృత్రిమ కొరతను సృష్టించవద్దని హెచ్చరించారు. అంతకు ముందు టాస్క్ ఫోర్స్ టీం, ఏడీఏ, ఏఏవోలతో కలిసి హాలియాలోని పలు దుకాణాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు జానకిరాములు, చౌమాన్, మాధవరెడ్డి, ఏడీఏ సందీప్‌కుమార్, ఏఈవో విజయచందర్, డివిజన్ డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**చింతలపాలెం జూన్ I ప్రభాతవార్త** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున ్న రెండు ట్రాక్టర్లను పట్టుకున ్నట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. శనివారం మండలపరిధిలోని చింత్రియాల కృష్ణానది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం రావడంతో పోలీస్ సిబ్బందితో అక్కడకు వెళ్లి ఇసుక తరలింపుకు అనుమతి పత్రాలు చూపించాలని అడిగారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండటంతో ట్రాక్టర్లను పట్టుకొని చింతలపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లు నక్కగూడెం గ్రామానికి చెందిన బాణావత్ నాగరాజు, చింత్రియాల గ్రామానికి చెందిన షేక్ కాశీంలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మునుగోడు వార్త

# ఘనంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*చండూరు రూరల్,1జూన్,ప్రభాతవార్త:*



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడులను శనివారం చండూరు మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ విగ్రహ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేశారు. ప్రజలకు పులిహోర పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ భూతరాజు ఆంజనేయులు, శిర్దేపల్లి మాజి ఎంపిటిసి పోలు వెంకట్‌రెడ్డి, బంగారుగడ్డ ఎంపిటిసి పల్లె వెంకన్నగౌడ్, ఉడతల పల్లి మాజి ఎంపిటిసి గంట సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంగ రామకృష్ణ, దోనాల శ్రీనివాస్‌రెడ్డి, కర్నాటి మహేష్, బుషిపాక శంకర్, గొల్లగూడెం మాజి సర్పంచ్ అబ్బనబోయిన లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

**టౌన్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో**

అదేవిదంగా రాజగోపాల్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చండూరు టౌన్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించి రాజగోపాల్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం చండూరు మున్సిపాలిటిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేసి, ఇందిరాగాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చండూరు మున్సిపాలిటీలో గత వారం ఇల్లు కూలిపోయిన ఇంటి యజమాని పున్న రామలింగంకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిదంగా నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డా. కోడి శ్రీనివాసులు, ఎంపిటిసి పల్లె వెంకన్న, మాజి సర్పంచ్ అబ్బనబోయిన లింగయ్య, నల్లగంటి మల్లేష్, భూతరాజు వేణు, వహీద్, పున్న ధర్మేంద్ర, మంచుకొండ సంజయ్, కల్లెట్ల మారయ్య, సంకోజు బ్రహ్మం, బోడ వెంకటేశం, ఇరిగి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామి చట్టాన్ని రక్షించాలి

..తె,వ్యకాస రాష్ట్ర కమిటి సభ్యులు కత్తుల లింగస్వామి

*మర్రిగూడ,1జూన్,ప్రభాతవార్త:*



ఉపాధిహామి చట్టాన్ని రక్షించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మర్రిగూడ మండల కమిటి ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడివో జిసి మున్నయ్యకు ఉపాధిహామి చట్టాన్ని రక్షించాలని, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలకు సరైన సమయంలో డబ్బులు అందక వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాలు విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ నేటికి పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీకి నిధులు కేటాయించి కూలీలను ఆదుకోవాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా దినసరి కూలీ 600 ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్‌లను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జోగు లక్ష్మయ్య , సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, నీలకంఠం రాములు, తదితరులు పాల్గొన్నారు.

# కెఆర్‌జిఆర్ జన్మదిన వేడుకల్లో ..కెవిఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆదుర్స్

*మర్రిగూడ,1జూన్,ప్రభాతవార్త:*



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పుట్టిరోజు వేడుకల్లో మర్రిగూడ మండలానికి చెందిన కెవిఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో శనివారం మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. మర్రిగూడ మండలానికి చెందిన కెవిఆర్ హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ కొడాలి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని నిరుపేదలకు, ప్రయాణికులకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేసవికాలంలో చలివేంద్రాలు, పేదలకు తగినన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ మండల ప్రజల చేత అభినందనలు పొందుతూ అదుర్స్ అనిపించుకుంటున్నారు. ఇటీవల వట్టిపల్లి గ్రామం శ్రీ రామలింగేశ్వర దేవాలయ పుణ్య నిర్మాణం కోసం 52,225 రూపాయలను చైర్మన్ భిక్షంకు గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. గత నెలలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సామాజిక కార్యక్రమాలు నిర్వహించి అందరిచేత మన్ననలను పొందారు. అంతేకాకుండా ఆపదలో ఉన్న వారందరికీ తనకు తోచిన విదంగా సాయం చేస్తూ మర్రిగూడెం మండలంలో కెవిఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆదుర్స్ పేరందుతున్నారు. ప్రతి కార్యక్రమంలో ఆయన వెంట యువత, కార్యకర్తలు వెన్నంటే ఉంటున్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

..కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపిన మర్రిగూడ ఎంపిపి గండికోట రాజమణి హరికృష్ణ:

*మర్రిగూడ,1జూన్,ప్రభాతవార్త:*



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారంనాడు మర్రిగూడ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్‌చేసి జన్మదినం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. మర్రిగూడ జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల జగర్‌రెడ్డి, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మాల్ మాజి మార్కెట్ చైర్మన్ అనిల్‌రెడ్డి, మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, దామెర భీమనపల్ల ఎంపిటిసి సిలివేరు విష్ణు, లెంకలపల్లి ఎంపిటిసి ఏర్పుల శ్రీశైలం, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాస చంద్రశేఖర్, సీనియర్ నాయకులు మేదరి యాదయ్య, తిరుపతయ్య, వెంకటంపేట బాలయ్య, బీమా నాయక్, శ్రీను, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

*చండూరు రూరల్,1జూన్,ప్రభాతవార్త:*



చండూరులోని బంగారిగడ్డ గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ మాజి కౌన్సిల్ సభ్యులు పాల్వాయి సత్యనారాయణరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ మాదగోని నాగార్జున, చండూరు మండల ఉపాధ్యక్షులు నలపరాజు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

..మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*చింతపల్లి,1జూన్,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మ శంకరయ్య తండ్రి వెంకులు, అదే గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాచారం సీతయ్య గౌడ్ సతీమణి కిష్టమ్మ మృతి చెందడంతో శనివారం ఇరువురి కుటుంబ సభ్యులను దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి మృతి బాధాకరం అని, వారి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. వారి వెంట బిఆర్‌ఎస్ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మండల నాయకులు ఉజ్జిని సాగర్‌రావు, ఉడుత అక్రమ్ యాదవ్, వింజమూరి రవి, దండేటికార్ ప్రసాద్, ఆరెకంటి జంగయ్య, కానుగుల రాములు, నిమ్మ వీరయ్య ,ఆరెకంటి రాధాకృష్ణ, రమావత్ బిచ్చ నాయక్, ఆరెకంటి కోటేష్, ఆరెకంటి విజయ్ కుమార్, పోలె చిన్న, అరెకంటి మురళి, కోట మరిబాబు, గార్లపాటి రవిచంద్ర, సీత జంగయ్య, నూనె యాదయ్య, పోలె వెంకటయ్య, యాచారం సత్య నారాయణ, నిమ్మ శంకరయ్య, ప్రచారం మల్లయ్య యాచాం బక్కయ్య, మిడిదొడ్డి నరసింహ, తదితరులు ఉన్నారు.

# భక్తి శ్రద్దలతో హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు

**చిట్యాల, జూన్ 1, ప్రభాతవార్త:** చిట్యాల మున్సిపాలిటీలో హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలను భక్తి శ్రద్దలతో నిర్వహించుకున్నారు. ఉదయం నుండే హనుమాన్ దేవాలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగు రంగుల దీపాలతో పూలమాలలతో దేవాలయాన్ని అలంకరించారు. దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యతంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. హనుమాన్ జన్మదిన సందర్భంగా చిట్యాల పట్టణ ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తెరట్టుపల్లి హనుమంతు తోకల నరేందర్‌రెడ్డి, ఏనుగు ప్రమోద్‌రెడ్డి, కూరెళ్ళ శ్రీనివాస్, రెముడాల లింగస్వామి, సిలువేరు శేఖర్, వనమా వెంకటేశ్వర్లు, రంగా వెంకన్న, శివకోటి యాదగిరి జయారపు రామకృష్ణ, పొద్దుటూరు శ్రీనివాస్, కుక్కల నాగరాజు సుంచు, శ్రీను మల్లేష్, పాల రవి, వంశీ, విష్ణు, గిరి తదితరులున్నారు.

# పెద్దకాపర్తిలో ఎమ్మెల్యే వేముల జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



**చిట్యాల రూరల్, జూన్ 01, ప్రభాతవార్త:**

రక్తదాన ప్రాణదానంతో సమానమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ అభివృద్ధి ప్రధాత, ఎమ్మెల్యే వీరేశం జన్మదినాన్ని పురస్కరించుకొని చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో శనివారం యూత్ కాంగ్రెస్ నాయకుడు కాటం గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రక్తదానం చేసిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తం అందించినట్లయితే వారికి ప్రాణాలు పోసినవారవుతామని అన్నారు. ఈ శిబిరంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు యువకులు 50మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినర్సింహ,నాయకులు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, కాటం వెంకటేశం, బొంతల అంజిరెడ్డి, ఆవుల యాదయ్య, అద్దెల లింగారెడ్డి, అద్దెల నర్సిరెడ్డి, వడ్డేపల్లి లక్ష్మయ్య, దేశబోయిన మల్లమ్మ, ఏనుగు రఘుమారెడ్డి, అంతటి నర్సింహ గౌడ్, నర్రా మోహన్‌రెడ్డి, పిశాటి భీష్మారెడ్డి, సత్తిరెడ్డి, నీలకంఠం లింగస్వామి, నూతి వెంకటేశం, తెల్సూరి సైదులు, రాచమల్ల జానయ్య, నమ్ముల విజయ్, కుమార్ గౌడ్, బోయపల్లి వెంకన్న గౌడ్, చెరుకు స్వామి, గోపగోని నర్సింహ, ఆవుల సుందర్, ఆవుల రమేష్, బుస్సు శ్రీనివాస్, గ్రామశాఖల అధ్యక్షులు కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు అందించడమే వ్యవసాయ శాఖ లక్ష్యం

**చిట్యాల, జూన్ 1, ప్రభాతవార్త:**



రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే వ్యవసాయ శాఖ లక్ష్యమని నకిరేకల్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు రామారావు నాయక్ అన్నారు. స్థానిక రైతు వేదికలో శనివారం ఏర్పాటు చేసిన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాణ్యమైన బ్రాండెడ్ విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలని అనుమానస్పద విత్తనాలు డీలర్లు అమ్మినచో సీడ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి డీలర్ రైతుకు విత్తనాలు అమ్మినప్పుడు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని అదిక ధరల కమిటి లైసెన్స్ రద్దు చేస్తామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. డీలర్లు రైతుకు ప్యాకెట్లలో కాకుండా విడిగా అమ్మినట్లయితే పిడియాక్ట్ నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు లింగయ్య, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

**కేతేపల్లి, జూన్ 01, ప్రభాతవార్త:**



నకిరేకల్ నియోజకవర్గంలో ఆపదలో నేనున్నానంటూ పేద ప్రజలను ఆదుకొని కరోనా కాలంలో సైతం ప్రజల కంటికి రెప్పలా కాపాడుకున్న యువ నాయకుడు పేదల పెన్నిది నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు ఆయు రారోగ్యాలతో ఎళ్ళవేళలా సేవలు అందించాలని కోరుతూ కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీ భక్తాంజేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు హనుమాన్ జయంతి సందర్భంగా ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నందిగామ అరవిందశర్మ, మాజీ సర్పంచ్ బడుగుల నరేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నోముల రామకృష్ణ, సీనియర్ నాయకులు కంపసాటి కృష్ణయ్య యాదవ్, జిల్లాల యాదగిరి, గుడపూరి బాలరాజు, కోట శ్రీనివాసు, అర్వ కిరణ్, కీసరి శ్రీనివాసులు, బ్రహ్మచారి, వెంకటచారి, గోసుల నాగయ్య, ఏర్పుల రాములు, కోటేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే వేముల జన్మదిన వేడుకలు

**చిట్యాల రూరల్, జూన్ 01, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి కేక్‌కట్‌చేసి పంచిపెట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ కిష్టయ్య, బండ అంజయ్య, దుబ్బ కుమార స్వామి, దోర్నాల రామచంద్రం బండ లింగస్వామి, గోపగోని నర్సింహ, కామాటి లింగయ్య చెరుకు స్వామి, బుస్సు మధుసూదన్, రాచకొండ శ్రీనివాస్, చెరుకు రామలింగం, దొంతరబోయిన శ్రీకాంత్, నక్కెర్తి శ్రీను, బుస్సు శ్రీనివాస్, గోపగోని లింగస్వామి, మిద్దెల మధు, బడే రవి, జవాజి శేఖర్, మాలిగె లింగస్వామి, నాగభూషణచారి, దొంతరబోయిన శేఖర్, చంద్రయ్య, సత్తయ్య, నారాయణ చారి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు

**కేతేపల్లి, జూన్ 01, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ గుండ్లపల్లి నరసింహరావు నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఫౌండేషన్ దైద సుందరయ్య హనుమాన్ చాలిసా ప్రతులను పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు హనుమానన చాలీసా దైద రవీందర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీరోలు ఉపేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సీతారంరెడ్డి, సైదిరెడ్డి, నాగయ్య, సైదులు, అంజి, సూరి, సతీష్, మహేష్, నక్షత్, సైదులు, యాదగిరి, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## సెంట్రల్ యూనివర్సిటి తెలుగుశాఖ విభాగాదిపతిగా పిల్లలమర్రి రాములు

**చిట్యాల రూరల్, జూన్01 ప్రభాతవార్త**



చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన ప్రముఖ సాహితివేత్త,ఆచార్య పిల్లలమర్రి రాములు సెంట్రల్ యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్ తెలుగు శాఖ విభాగాదిపతిగా శనివారం పదవీ భాద్యతలు చేపట్టారు ఈ సందర్భంగా చిట్యాల ప్రమోద సాహితి సభ్యులు ఒక ప్రకటనలో హర్ష ం వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతంలోని నేరడ గ్రామంలో నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించారు.ఆ తరువాత ఇంటర్,డిగ్రి, పిజి డిగ్రిలను ప్రభుత ్వ కళాశాలల్లోనే పూర్తి చేసి నేడు సెంట్రల్ యూనివర్సిటిలో తెలుగు విభాగాదిపతిగా నియమితులవ్వడం అభినందనీయం అన్నారు.ప్రఖ్యాత పేరొందిన యూనివర్సిటిలో ఉద్యోగం సంపాదించడమే కాకుండా అనేక సాహిత్య కార్యక్రమాలలో విశిష్ట సేవలందిస్తూ కవిగా,రచయితగా, ఎంతో పేరు ప్రతిష్ఠలు సంపాదించిన ఆచార్య పిల్లలమర్రి రాములు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.హర్షం వ్యక్తం చేసిన వారిలో చిట్యాల ప్రమోద సాహితి వ్యవస్థాపక అద్యక్షులు కందిమల్ల రాంరెడ్డి,ప్రదాన కార్యదర్శి కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, సాహితి సమన్వయకర్త ఎల్లోజు బ్రహ్మాచారి, ప్రముఖ సాహితి విమర్షకులు డాక్టర్ సాగర్ల సత్తయ్య,ప్రముఖ చారిత్రక గ్రామ నామాల పరిశోదకులు డాక్టర్ మండల స్వామి,ప్రముఖ కవి రచయిత సాహితి విశ్లేషకులు పెరుమాళ్ళ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**చిట్యాల రూరల్, జూన్01 ప్రభాతవార్త**



చిట్యాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులోని జాతియ రహదారి పక్కనగల శ్రీ ఆంజనేయస్వామి దేవా లయంలో శనివారం శ్రీమదఖిలాంధ్ర కోటి బ్రహ్మాండ నాయకుడు, శ్రీరాముని భక్తాగ్రేసరుడైన శ్రీఆంజనేయస్వామి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం విఘ్నేశ్వర పూజతో వేడుకలకు అంకురార్పణ చేశారు.స్వామివారిని అర్చకులు నిఖిల్ శర్మ ప్రత్యేకంగా అలంకరించారు.ఆలయంలోని స్వామి వారికి లక్ష పుష్పార్చన ,నాగవల్లి దళార్చన,లక్ష్మి మల్లికా పుష్పార్చన 108 కలశాలతో అష్టోత్తర శట ఘటాభిశేకం,నిర్వహించారు.అలాగే ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన నవగ్రహ హోమం,రుద్ర హోమం,సుదర్శన హోమంతో పాటు పూజ కార్యక్రమంలతో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొనగా పురోహితులు ఆశీర్వచనాలు అందజేసారు.తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.ఈ సందర్భంగా మాదినేని నాగేశ్వరరావు స్వరూప రాణి దంపతులు భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు.ఈ వేడుకలకు దేవాదయ ధర్మాదయ శాఖ నల్గొండ జిల్లా సహాయ కమీషనర్ కే.మహేందర్‌కుమార్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## జీలుగు విత్తనాలు పంపిణీకి సిద్ధం

**మునగాల ప్రభాతవార్త:**

జీలుగు విత్తనాలు పంపిణీ సిద్ధంగా ఉన్నట్లు ఏం.అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమవారం సొసైటీలో జీలుగు విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కావాల్సిన రైతులు పాస్ బుక్ జిరాక్స్ అప్లికేషన్, ఆధార్ జిరాక్స్ తీసుకొచ్చి పొందాలన్నారు. ఆన్లైన్ ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.

# ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలి





జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన

నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి : శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగిన 12 జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, ఏఆర్ఓలకు ఓట్ల లెక్కింపు పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు మొదటి రౌండు చాలా ముఖ్యమని, ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల ఎదురుగా బ్యాలెట్ బాక్స్ల సీల్ తీయడం, అలాగే అవసరమైన మెటీరియల్ అన్నిటిని ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించాలని, ప్రక్రియను ఏజెంట్లకు, అభ్యర్థులకు చూపించి వారి ఎదురుగానే నిర్వహించాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులు, ఏజెంట్లు ఎలాంటి ఇంకు పెన్నులు, వాటర్ బాటిళ్లు, సెల్ఫోన్ వంటివి తీసుకురావడానికి వీలులేదని అన్నారు. డేటా ఎంట్రీ పై సైతం అధికారులు దృష్టి సారించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా దుప్పలపల్లి గోదాంలో 4 హాళ్లలో ఓట్ల లెక్కింపును చేపట్టడం జరుగుతున్నదని, ఇందుకుగాను 96 టేబుల్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కోహాల్లో 24 టేబుల్లు ఉంటాయని తెలిపారు. ఉదయం 6 గంటలకు ఓట్ల లెక్కింపు సిబ్బంది అందరూ లెక్కింపు కేంద్రం వద్ద హాజరు కావాలని, ఉదయం 8 గంటలకు కచ్చితంగా ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రతి హాల్కు అదనపు కలెక్టర్, ఒక ఏఆర్ఓ ఇన్చార్జిగా ఉంటారని, అంతేకాక ఆర్డీవో స్థాయి అధికారులు ఇద్దరు ఉంటారని, 12 టేబుల్లకు ఒక ఆర్డీఓ చొప్పున ఇన్చార్జిగా వ్యవహరిస్తారని తెలిపారు. కౌంటింగ్ సూపర్వైజర్లకు ఇదివరకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, మరోసారి 3వ తేదీ శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మొదటి రౌండు షిఫ్ట్ డ్యూటీలో ఉన్నవారు రెండవ ష్విఫ్ట్ ఉద్యోగులు వచ్చిన తర్వాతే బయటకు వెళ్ళవలసి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా టాబులేషన్, ఓట్ల లెక్కింపు రిపోర్టులు, మొదటి రౌండు కౌంటింగ్ అంశాలపై మాట్లాడారు. ఓట్ల లెక్కింపులో ఎలాంటి తేడా రాకుండా చూసుకోవాలని అన్నారు. మూడు రౌండ్ల వరకు పూర్తిస్థాయిలో బండిల్స్ లెక్కించడం జరుగుతుందని, నాలు గవ రౌండ్ సైతం ఉంటుందని అంచనా వేస్తున్నామని, పోస్టల్ బ్యాలెట్ అన్నింటిని కలుపుకొని బ్యాలెట్ పేపర్ లెక్కించవలసి ఉంటుందని, చెల్లు బాటు ఓట్లు, చెల్లుబాటు కానీ ఓట్లను జాగ్రత్తగా పరిశీలించి లెక్కించాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపును సులభంగా తీసుకోవద్దని, ఉద్యోగులకు వారికి కేటాయించిన విధులను నూటికి నూరు శాతం ఎలాంటి పొరపాట్లు జరగకుండా చేయాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్తో పాటు, అన్ని 12 జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, ఏఆర్వోలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# రోడ్డు ప్రమాదంలో చనిపోతున్న గేదెలు




రోడ్ల వెంట మృత కళేబరాలు

తొలగించని సిబ్బంది, దుర్వాసనతో ఇబ్బంది

కనిపించని కళేబరాలతో పోతున్న మనుషుల ప్రాణాలు

హుజూర్నగర్టౌన్ జూన్ 1 ప్రభాతవార్త : హుజూర్నగర్ ప్రాంతంలో గేదెలు, ఆవులు, కుక్కలు వంటి జీవాలు రోడ్ల మీద రాత్రి వేళల్లో తిరుగుతూ గుర్తు తెలియని వాహనాలు ఢీ కొట్టడం ద్వారా మృత్యు వాత పడుతున్నాయి. ముఖ్యంగా హుజూర్నగర్- కోదాడ, మిర్యాలగూడ రహదారిలతోపాటు హుజూర్నగర్ - మేళ్లచెరువు, మఠంపల్లికి వెళ్లే రహదారుల్లో ఈ రకమైన రోడ్డు ప్రమాదాలతో మూగ జీవాలు నిత్యం ఏదో ఒక రహదారిలో చనిపోతు దర్శనమిస్తున్నాయి. చనిపోయిన గేదెలు, ఆవులు, కుక్కల కళేబరాలు రోడ్ల వెంట అలాగే ఉండి అవి దుర్వాసనను వెదజల్లుతుండటంతో వాహనదారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ ఈ జంతువులు అకస్మాత్తుగా రోడ్లమీదకు వస్తుండటం వల్ల అవి మృత్యువాత పడుతున్నాయి. పశువుల యజమానులు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఇవి రోడ్ల వెంట పొలాల నుంచి రహదారిపైకి రావడంతో రోడ్ల ప్రమాదంలో చనిపోతున్న సంఘటనలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. అయితే ఈ చనిపోయిన జంతువుల కళేబరాలను రోడ్ల మీదనుంచి తొలగించకపోవడంతో రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడి చనిపోతున్న సంఘటనలు కూడా జరుగుతున్నాయి. ఇటీవల హుజూర్నగర్కు చెందిన ఒక ప్రైవేట్ డాక్టర్ రాత్రివేళ మేళ్లచెరువు నుంచి హుజూర్నగర్కు వస్తూ అకస్మాత్తుగా గేదెలు అడ్డురావడంతో యాక్సిడెంట్లో ప్రాణాలు కోల్పోయిన సంఘటన జరిగింది. ఈ విషయంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలను పంచాయితీ అధికారులు అవగాహన కల్పించి పశువులను రాత్రివేళ రోడ్ల మీదకు రాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు రోడ్ల మీద ప్రమాదంలో చనిపోయిన జంతువుల కళేబరాలను సమీపంలోని పంచాయితీ సిబ్బంది ద్వారా తొలగిస్తే మరో ప్రమాదం జరగకుండా ప్రయాణీకుల ప్రాణాలు కాపాడవచ్చని పలువురు కోరుతున్నారు. ముఖ్యంగా హైవేల మీద వాహనాలు వేగంగా వస్తూ పోతు ఉంటాయి కావున ఆ రహదారి సమీపంలో ఉన్న పంచాయితీ అధికారులు, పశువుల యజమానులకు అవగాహన, కౌన్సిలింగ్ నిర్వహించి రోడ్డు ప్రమాదంలో మూగజీవాల ప్రాణాలతోపాటు మనుషుల ప్రాణాలు పోకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కార్యాలయాల్లో ప్లాస్టిక్ను వాడొద్దు



పలు కార్యాలయాలను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రభాతవార్త, సూర్యాపేట: ప్లాస్టిక్ రహిత సమాజమే మన ముందున్న లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శనివారం కలెక్టరేట్లోని జిల్లా కోశాధికారి కార్యాలయం, డిపిఆర్ఓ కార్యాలయం, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని చేకూర్చే ప్లాస్టిక్ని వాడొద్దని లేనియెడల జరిమానా విధించడం జరుగుతుందని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, వసతి గృహాలు అలాగే అన్ని మున్సిపాలిటీలలో ప్లాస్టిక్ బాటిల్స్, సంచులు, అలాగే ప్లాస్టిక్ కవర్స్ ఎట్టి పరిస్థితుల్లో కూడా వినియోగంలో రాకూడదని సూచించారు. అదేవిధంగా ప్లాస్టిక్ నివారణకు ఆయా శాఖల అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కార్యాలయాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆయా శాఖల అధికారులు కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిల్స్, ఇతర ప్లాస్టికన వస్తువులు వినియోగంలోకి రాకుండా పర్యవేక్షణ చేయాలని, ప్రతి కార్యాలయంలో ఆచరిద్దాం.. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేయడానికి ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిఓ శ్రీనివాస్ రావు, డిపిఆర్ఓ రమేష్ కుమార్, డీడబ్ల్యూఓ వెంకటరమణ, ఏఓ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ వివరాలను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే




భువనగిరి ప్రభాతవార్త: కౌంటింగ్ పనులను పూర్తి ఏకాగ్రతతో నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. ఈనెల 4న స్థానిక అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో 14-భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సంబంధించి 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన కౌంటింగ్ పనుల దృష్ట్యా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్ కౌంటింగ్ సూపర్వైజర్లు, మైక్రో అబ్జర్వర్లకు పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం కౌంటింగ్, ఈటీపీబిఎస్ కౌంటింగ్ విధులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రెండవ విడుత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కౌంటింగ్ నిర్వహణ పూర్తి ఏకాగ్రతతో నిర్వర్తించాలని, ఏజెంట్ల సమక్షంలో కౌంటింగ్ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టరు వారికి సూచించారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జనగాం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు పింకేశ్ కుమార్, ఇబ్రహీంపట్నం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కే.అనంతరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణరెడ్డి, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, జిల్లా లీడ్ మేనేజరు రామకృష్ణ, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ నర్సి రెడ్డి, హరినాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



ప్రభాతవార్త, సూర్యాపేట: శనివారం ఉదయం నల్గొండలోని అనిశెట్టి దుప్పలపల్లిలో గల వ్యవసాయ గొడౌన్స్లో హుజూర్నగర్, కోదాడ, సూర్యాపేట పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రతి కౌంటింగ్ కేంద్రంలో 14 టేబుల్స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు విద్యుత్తు ఒంటి వీరపాట్లను కలెక్టర్ పరిశీలించారు. కౌంటింగ్ కొరకు 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, 23 రౌండ్లు అవుట్లను లెక్కిస్తారని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హుజూర్నగర్ తహసిల్దార్ నాగార్జున రెడ్డి, కోదాడ తహసిల్దార్ సాయి గౌడ్, సూర్యాపేట తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ రూపేందర్ సింగ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చింతపల్లి గ్రామానికి ఏమైంది








గ్రామంలో సంభవిస్తున్న వరుస మరణాల మర్మమేంటి

రెండు నెలల్లో 30కి పైగా మరణాలు దేనికి సంకేతం

మరణించినవారిలో యువకులే అధికంగా ఉండటం గమనార్హం

బొడ్రాయి మహోత్సవంలో మైసమ్మ పండుగ చేయకపోవడమే కీడా

దున్నపోతును బలి ఇవ్వలేదని మైసమ్మ బలి కోరుతుందా

ఇది నమ్మకమా..మూఢ నమ్మకమా

భయాందోళనలతో ప్రజలు

పరిష్కారం కోసం గ్రామ పెద్దల సమాలోచనలు

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

**చింతపల్లి,1జూన్,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో వరుస మరణాలతో భయం గుప్పిట్లోకి జారుకుంది.గత రెండు నెలల్లో గ్రామంలో 30కి పైగా మరణాలు సంభవించడంతో అందులో అత్యధికంగా యువకులే ఉండటంతో గ్రామంలో ప్రజలందరూ ఎప్పుడేమి జరుగుతుందోనని భయాందోళనకు గురవతున్నారు.ఇక ఒక ఇంట్లో దశ దిన కర్మ కాకుముందే ఇంకొకరు మృత్యువాత పడుతున్నారు. మార్చి చివరి వారంలో మొదలైన ఈ మరణ మృధంగనాధం ఎప్రిల్,మే వచ్చే వరకు తన విశ్వరూపం చూపుతూ గ్రామాన్ని శవాల దిబ్బగా మార్చివేసిందని,గ్రామ మొత్తం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని గ్రామంలో ఎవరిని కదిలించినా కన్నీటి పర్యంతం అవుతూ పొంగి వస్తున్న దు:ఖాన్ని అదుముకుంటూ గోడు వెళ్లబోసుకుంటున్నారు. అయినా ఇప్పటివరకు అధికార యంత్రాంగం కనీసం గ్రామాన్ని సందర్శించి వరుస మరణాలకు కారణాను తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం.

**కీడు వచ్చిందని మాట్లాడుకుంటున్న గ్రామస్తులు:**
గ్రామంలో 5 ఏళ్ల క్రితం నాభిశిల (బొడ్రాయి) పున:ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆ సమయంలో గ్రామంలో కోట మైసమ్మ తల్లిని విస్మరించారని, నాభిశిల పున:ప్రతిష్ట చేసేటప్పుడు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దున్నపోతును బలి ఇవ్వాలని ,కానీ అలా చేయకుండా వదిలేయడంతో కోట మైసమ్మ తల్లి ఆగ్రహించి, మానవ బలి కోరుతుందని ,దాని ఫలితమే ఈ మృత్యుఘోష అని గ్రామస్తులు నమ్ముతున్నారు. ఇది ప్రజల నమ్మకమా..లేక ప్రాణ భయంతో ఏర్పడిన మూఢ నమ్మకమో తెలియదుకానీ ఈ వరుస మరణాల వెనుక దాగిఉన్న మర్మమేంటో తెలుసుకొని ప్రజలను చైతన్యం చేయాల్సిన అధికారులు చోద్యం చూస్తూ ఉండిపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే చింతపల్లి మండలంలోని 34 గ్రామ పంచాయతీల్లో రెండు నెలల్లో సుమారు 50 మరణాలు సంభవిస్తే 30 మరణాలు చింతపల్లి మండల కేంద్రంలోనే కావడంతో ప్రజలు అంతుచిక్కని మరణ రహస్యంపై అనేక రకాలుగా చర్చించుకుంటున్నారు. దీనిపై తక్షణమే జిల్లా ప్రభుత్వ అధికార యంత్రాంగం దృష్టి సారించి వరుస మరణాలకు కారణాలను గుర్తించి ప్రజలు భయాందోళనకు గురి కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మహిళా హక్కులు, చట్టాలపై అవగాహన





పనిచేసే చోట సోదర భావంతో మెలగాలి

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి

**ప్రభాతవార్త సూర్యాపేట:** మహిళలు పనిచేసే ప్రదేశాల్లో సోదరభవం, ఐక్యతతో కలిసి పనిచేయాలని జిల్లా సీనియన్ సివిల్ జడ్జి శ్రీవాణి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా వేధింపుల అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల రక్షణకు హక్కులు, చట్టాలు ఎన్నో ఉన్నాయని, ప్రతి మహిళా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు పనిచేసే చోట సోదర భావం, ఐక్యతతో మెలగాలని మహిళలను వివిధ కారణాలతో వేధింపులు, అవమాన పరచడం చేయరాదని సూచించారు. బాధిత మహిళలు పనిచేసే చోట లైంగిక వేధింపులు ఉంటే మహిళ కమిటీలకు ఫిర్యాదు చేయాలని, తద్వారా న్యాయం జరిగేలా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. మహిళలను లైంగిక వేధింపులే కాకుండా ఇతర వేధింపులు కూడా ఫిర్యాదు ద్వారా అందిస్తే పరిష్కరిస్తామని తెలిపారు. అన్ని కార్యాలయాల్లో మహిళలపై జరిగే వేధింపులు వాటి పరిష్కారానికి సంబంధించిన వార్షిక నివేదికలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ సత్యనారాయణ పిళ్ళై, జెడ్పీసీఈ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, సిపిఓ కిషన్, డీడబ్ల్యూఓ వెంకటరమణ, డిప్యూటీ సీఈఓ శిరీష, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళ కమిటీలు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారు చేసే వారిపై నిఘా ఉంచాలి

ఎస్పీ రాహుల్ హెగ్డే




**ప్రభాతవార్త, సూర్యాపేట:** జిల్లాలో నాటుసారా తయారు చేసే వారిపై నిఘా ఉంచి జిల్లాలో నాటుసారా లేకుండా పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయం నందు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ రెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్‌తో కలిసి పోలీసు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖల అధికారులతో జిల్లా పోలీసు కార్యాలయం నందు సమన్వయ సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. నాటు సారా వల్ల చాలా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయాయి, చాలా కుటుంబాలు చాలా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నాయి అని ఎస్పి అన్నారు. నాటుసారా మూలాలను తొలగించి, పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో నాటుసారాను పూర్తిగా నిర్మూలించడం కోసం అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. సారాయి తయారు చేసే గ్రామాలు, తండాలు, వ్యక్తులను గుర్తించాలి, హాట్ స్పాట్స్‌ను గుర్తించాలి అన్నారు. పాత నేరస్తులపై నిఘా ఉంచి సారాయి తయారీ సామాగ్రి బెల్లం, పట్టిక ఎక్కడ నుండి వస్తుందో గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. అలవాటుగా నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. గత ఎన్నికల సమయంలో సారాయి బెల్లం, పట్టిక కేసుల్లో ఉన్న వ్యక్తులను బైండోవర్ చేసి మళ్ళీ ఇలాంటి నేరం చేయకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సంయుక్తంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. గుడుంబా రహిత జిల్లా కోసం అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. జిల్లా సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశం నందు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రొహిబిసన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ రెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్, డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ మట్టయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, జిల్లా సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

# వికలాంగుడికి త్రీ వీలర్ మోటార్ సైకిల్ బహుకరణ

**నిడమనూరు, జూన్ 01, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మర్లగడ్డతండాకు చెందిన వికలాంగుడు సపావత్ దీప్లానాయక్‌కు లహరిరెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో త్రీ వీలర్ మోటార్ సైకిల్‌ను అందజేశారు. శనివారం నిడమనూరు మండలం మర్లగడ్డతండాకు చెందిన వికలాంగుడు దీప్లానాయక్‌ను చూసిన యడవెల్లి వల్లబ్‌రెడ్డి లహరీ పౌండేషన్ అధ్వర్యంలో త్రీవీలర్ బ్యాటరీ మోటార్ సైకిల్‌ను తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యడవెల్లి రంగశాయిరెడ్డి, వల్లబ్‌రెడ్డిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దీప్లానాయక్ మాట్లాడుతూ తన సొంత ఖర్చులతో లహరిరెడ్డి పౌండేషన్ వారు అందజేయడం అనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు లహరిరెడ్డి పౌండేషన్ వారిని అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంకతి సత్యం, నాయకులు నందికొండ మట్టారెడ్డి, ముంగి శివమారయ్య, , కూకుట్ల యాదగగిరి, సిద్ధంగు సైదులు, బుట్టి వెంకన్న, మంగునాయక్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి

## -ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బిఎల్అర్-మాధవి

*మిర్యాలగూడ, జూన్ 1 ప్రభాతవార్త*





హనుమాన్ జయంతి వేడుకలను శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా భక్తులు ఘనంగా జరుపుకున్నారు.తెల్లవారుజాము నుంచే భక్తులు శ్రీరామ అంజనేయ దేవాలయాలకు పెద్ద సంఖ్యలో బారులుతీరారు. పట్టణంలోని మెయిన్‌బజార్‌లోని భక్తంజనేయ దేవాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి-మాధవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగామిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామ సమీపంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో స్వామివారి కళ్యాణం, హనుమాన్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)-మాధవిలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి సుమారు 1500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులుస్కైలాబ్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ తాళ్ల రామకృష్ణారెడ్డి, వైస్‌చైర్మన్ అనుముల సైదులు, కాంగ్రెస్ నాయకులు సూదిరెడ్డి శేఖర్‌రెడ్డి,లావూరి బలరాంనాయక్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మచ్చ వెంకన్న, సందీప్, మచ్చ రమేష్, సజ్జల అనంతరెడ్డి, గాలి సత్యనారాయణరెడ్డి,రవీందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో ముఖ్యఅతిథిగా పట్టణ అధ్యక్షుడునూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు ఇంచార్జి అంబటి వెంకటకృష్ణ, పాతరబోయిన వెంకటయ్య, పల్లా శ్రీనివాస్, నాగరాజు, భాస్కరాచారి, అల్లి వెంకన్న, వల్లపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని చర్చిబజార్‌లో భక్తాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పవర్‌ప్లాంట్ నిర్మాణాలపై సమగ్ర విచారణ, టెండర్లు పిలవకుండానే పనులు అప్పగింత

## -కమిటి చైర్మన్ నర్సింహ్మారెడ్డి

*మిర్యాలగూడ, జూన్ 1 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో ఏర్పాటు చేసిన పవర్‌ప్లాంట్ నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపడుతున్నట్లువిచారణ కమిటి చైర్మన్ విశ్రాంత న్యాయమూర్తి ఎల్.నర్సింహ్మారెడ్డి తెలిపారు. శనివారం యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణపనులను పరిశీలించారు. పవర్‌ప్లాంట్ నిర్మాణంపై ఎన్జీవో వ్యక్తిగతంగా పలు ఫిర్యాదు అందిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేకంగామార్చిలో విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది. పవర్‌ప్లాంట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులతో పాటు సాంకేతికపరమైన విషయాలపైఅరా తీసిన అయన ఎలాంటి టెండర్లు పిలవకుండానే బిహెచ్ఇఎల్‌కు పెద్ద మొత్తంలో కాంట్రాక్టు పనులు అప్పగించిందన్నారు.విచారణను సమగ్రంగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఫిర్యాదుదారులందరికి వ్యక్తిగతంగా నోటీసులు అందజేసినట్లు అయన తెలిపారు. చత్తీస్‌గడ్ రాష్ట్రంతో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై విచారణ చేపట్టి మూడు నెలల్లో నివేదిక అందజేయనున్నట్లుతెలిపారు. భద్రాద్రి పవర్‌ప్లాంట్‌లో వాతావరణం తట్టుకునే విధంగా నిర్మాణ పనులు చేపట్టలేదన్నారు.పనుల పురోగతిని పరిశీలించిన అయన అదికారుల నివేదిక మేరకు అగస్టులో మొదటి యూనిట్, సెప్టెంబర్‌లో రెండవ యూనిట్, అక్టోబర్‌లోమూడవ యూనిట్ ప్రారంభం కానున్నట్లు అయన తెలిపారు. అయన వెంట జెన్‌కో సిఇ సమ్మయ్య, డి.సత్యం, బిహెచ్ఎల్ సిబ్బంది తదితరులున్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

*త్రిపురారం,1జూన్,ప్రభాతవార్త:*



శ్రీరామ భక్త హనుమాన్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారిని సిధూరం, పూలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తుల ధర్శనానికి సిద్ధం చేశారు. జయంతి వేడుకల్లో భాగంగా తహసీల్దార్ గాజుల ప్రమీల స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.గురుస్వామి పాండు ఆమెకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.అదేవిదంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ఎంపిపి గౌరవ సలహాదారు శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు అనంతరెడ్డి, మాజి ఎంపిటిసి మజ్జిగపు వెంకట్‌రెడ్డి,స్థానిక తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డిలతోపాటు పలువురు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కటికం మల్లిఖార్జున్, సైదులు,గిరి,సురేష్ తదితరులు ఉన్నారు.అనంతరం దాతల సహకారంతో మహాన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగిరి వెంకన్న, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అదేవిదంగా మండలంలోని సీత్యాతం డా, లోక్యాత ´ండా,డొ ఒకతండ ా,పెద్దదేవుల పల్లి,బడాయిగడ్డ, కంపాలపల్లి,దుగ్గేపల్లి,తదితర గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## హనుమాన్ జన్మదినోత్సవ సందర్భంగా భారీ ర్యాలీ

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంఓ శనివారం హనుమాన్ జన్మదినోత్సవ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు, పెద్దలు, హనుమాన్ భక్తులు ప్రధాన వీధుల గుండా జండాలు ధరించి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడారు.



# మిర్యాలగూడ వార్త

## పనుల్లో వేగం పెంచాలి

### ఎంపిడిఓ శేషగిరిశర్మ

*మిర్యాలగూడ, జూన్ 1 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ అన్నారు.శనివారం మిర్యాలగూడ మండలంలోని కురియాతండా, కుంటకిందితండా,ఐలాపురం తదితర అమ్మ అదర్శపాఠశాలలో చేపట్టిన పనులను డిఇ చిల్లంచర్ల అదినారాయణతో కలిసిపరిశీలించి మాట్లాడారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్ స్విచ్లు, తాగునీటి వసతి, టాయిలెట్స్ నిర్మాణం మైనర్ రిపేర్లన్నీ పాఠశాలల ప్రారంభంనాటికి పూర్తి చేయాలని అదేశించారు. అదర్శ పాఠశాలయందు మంజూరు చేసిన పనులన్నీ అమ్మ అదర్శ పాఠశాల కమిటి ద్వారా ప్రధానోపాధ్యాయులు, కమటి చైర్మన్ పంచాయతీ కార్యదర్శులు ప్రతి రోజు పనులను పర్యవేక్షించాలన్నారు. వారి వెంట ఎంపిటిసి ధర్మానాయక్, పంచాయతీ కార్యదర్శులున్నారు.

## శ్రీ చైతన్య స్కూల్‌లో 70లక్షల విలువ గల పాఠ్యపుస్తకాలు సీజ్

*మిర్యాలగూడ, జూన్ 1 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని శ్రీకృష్ణమానసకాలనీలో ఉన్న శ్రీ చైతన్యస్కూల్‌లో పుస్తకాలను శనివారం అధికారులు సీజ్‌చేశారు. ప్రభుత్వనిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను అమ్మడానికి నిల్వ చేశారన్న సమాచారంతో మండల విద్యాధికారి బాలాజీనాయక్ అదేశాల మేరకుసిబ్బంది పాఠశాలలో తనిఖీ చేశారు. పాఠశాలలో నిల్వ ఉంచిన రూ.70లక్షల విలువ చేసే పుస్తకాలను సీజ్ చేసినట్లు తెలిపారు.పాఠశాలలో అధిక ధరలకు పుస్తకాలను అమ్ముతూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతు న్నారు. విద్యాప్రమాణాలను పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా తమ సంస్థ ప్రవేశపెట్టినమొబైల్ యాప్‌ను కూడా కొనుగోలు చేయాలనే నిబంధన పెట్టారని, యాప్‌ను కొనుగోలు చేస్తేనే పాఠ్యపుస్తకాలు అమ్మడం జరుగుతుందన్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజుతో పాటు అదనపు బారాలను మోయలేక అగ్రహం వ్యక్తం చేస్తున్నారని అర్టిఐ సామాజికకార్యకర్తలు రుషికేశ్వర్‌రాజు, చిలుముల కొండలు, కార్తీక్‌రాజు, ఉప్పతల్ల మహేష్‌లు పేర్కొన్నారు.

# రేషన్ డీలర్‌ను తొలగించాలని రేషన్ షాపుకు తాళం వేసిన గ్రామస్తులు

### పలుమార్లు తాళం వేసినా పట్టించుకోని అధికారులు

### ఇబ్బందులు పడుతున్న రేషన్ వినియోగదారులు

*నూతనకల్,1జూన్,(ప్రభాతవార్త):*



లబ్దిదారులతో అసభ్యకంరంగా మాట్లాడుతున్న మండల పరిధిలోని యడవెల్లి గ్రామ రేషన్ డీలర్‌ను తొలగించాలని గ్రామస్తులు పలుమార్లు తాళం వేసినా అధికారలు పట్టించుకోవడం లేదని, దీంతో వినియోగదారులు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని గ్రామ ప్రజలు శనివారం మరోసాని తాళం వేసినట్లు తెలిపారు.దీనికి కారణం రేషన్ డీలర్ వృధ్ధుడు కావడంతో రేషన్ దుకాణానికి వచ్చినవారితో అసభ్యకర పదజాలంతో దూషిస్తూ ఉన్నారని , అతనిని తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమించాలని రేషన్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని గ్రామ ప్రజలు ,రేషన్ వినియోగదారులు కోరుతున్నారు.ఇలా పలుమార్లు జరిగినప్పటికీ ఏ అధికారి అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని సక్రమంగా పంపిణి చేయడం లేదన్నారు.ఉండవలసిన స్టాక్‌కు మించి అధికంగా ఉన్నందున అధికారులు ఆయనను గతంలో సస్పెండ్ చేసినా అతని తీరు మారడం లేదని అన్నారు.వయసు పైబడినందున ఆయనను తొలగించి మరొకరికి అవకాశం ఇవ్వాలని ,వినియోగదారులెకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

*పెన్‌పహాడ్,1జూన్,(ప్రభాతవార్త):*



మండల కేంద్రంలోని శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఉదయం నవగ్రహపూజ అనంతరం స్వామివారికి పంచామ ృతాలతో అభిషేకం నిర్వహించిన తదుపరి సింధూ రం,పూలు,తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి పలు రకాల నైవేద్యం సమర్పించి అనంతరం భక్తులకు వితరణ చేశారు.భారీగా తరలి వచ్చిన భక్తులు అన్ని సౌకర్యాలు కల్పించిన నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లక్ష్మణరావు,లక్ష్మికాంతరావు, వనమ్మ దంపతులు, రంగినేని మోహన్‌రావు, గుండపనేని వెంకటరావు, రంగినేని రామచంద్రరావు, రంగినేని దామోదర్‌రావు, పొపుగోటి నరసింహారావు, వెంకటేశ్వర్లు, లింగస్వామి, సన్నాయిల సైదులు, చనగాని వీరన్న గుండపనేని రాజశేఖర్, రాపర్తి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.అదేవిదంగా సీతారాంపురం కాలనీలో కొలువై ఉన్న శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామ చంద్రస్వామి వారి దేవాయలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పంచామృతాలతో అభిషేకాలు ,సింధూరం,పూలు పట్టువస్త్రాలతో అలంకరణ చేశారు. చైర్మన్ గున్‌రెడ్డి భిక్షం రెడ్డి దంపతులు, నీలకంఠం వేదవతి దంపతులు, నీలకంఠం జయరామకృష్ణ, ధరణి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# క్షేత్రపాలకుడికి లక్ష నాగవల్లి దళార్చన కార్యక్రమం

### -పాత గుట్టలో హనుమాన్ జయంతి ఉత్సవాలు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి కొండపైన క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ జయంతి సందర్భంగా క్షేత్రపాలకుడికి లక్ష నాగవల్లి దళార్చన కార్యక్రమం నిర్వహించారు. యాదాద్రి ఆలయానికి అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయం నందు శ్రీ ఆంజనేయ స్వామివారి జయంతి ఉత్స వంలో భాగంగా విష్వక్సే న ఆరాధన, శ్రీ వాసుదేవ శుద్ధి పుణ్యహా వాచనం, స్నపన ఆరాధన, ఆంజనేయ స్వామి వారికి మన్య సుక్త పారాయణముతో పంచామృత సుగంధ, ద్రవ్యాలతో అభిషేకములు నిర్వహించారు. తదుపరి, లక్ష నాగవల్లి దళ పత్రములతో క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన వేద పండితులు, అర్చకులు, పురోహితులు వారిచే శాస్త్రవేత్తముగా పాతగుట్ట ఆలయం నందు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు

### -సామూహిక హోమం, అభిషేకాలు, అన్నదానం, పల్లకి

### సేవ, దాతల సహకారంతో ఘనంగా ఉత్సవాలు

*రాజాపేట ప్రభాతవార్త:*



కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరం రాజాపేటలో శనివారం విశేషమైన రోజు శ్రీ హనుమాన్ జన్మదినం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాఆద్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ పూజారి మఠంల రామేశ్వర్ దాస్ మహంత్ పూజలు నిర్వహించారు. గత రెండు దశాబ్దాలుగా ఎన్నడూ లేనివిధంగా ఉత్స వాలను ఘనంగా చేపట్టారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు విశేష కార్యక్రమాలు జరిగాయి. హనుమాన్ చాలీసా పారాయణం చేసిన పిల్లలకు నోటు పుస్తకాలను బహుమతిగా అందజేశారు. దాతల సహకారంతో కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమం రాజాపేటకు చెందిన డాక్టర్ భోగ దివాకర్ లత దంపతులు కుంబ సభ్యులు చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయ్యే ఇట్టి విశేష పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు. వీలైనంతవరకు సాంప్రదాయ దుస్తులు ధరించారు. ఈ కార్యక్రమంలో బెజ్జగం రాజేశ్వర్, జెడ్పిటిసి చామకూర గోపాల్, ఊట్కూరు అశోక్, నమిల మహేందర్ గౌడ్, నమిల కేదారి, రేగు సిద్ధులు, ఆడెపు శ్రీశైలం, బల్ల దామోదర్, వరలక్ష్మి గౌట పద్మ, బెజిగం శ్రీనివాసులు, సరిత, సౌమ్య, సాయి సంతోష్, ఇమ్మడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా శ్రీరామ నామ జపంతో ప్రాంతమంతా మార్మోగింది. పల్లకి సేవ సందర్భంగా భక్తులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేసుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ ట్రస్ట్ శాశ్వత అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యులు, అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని దాతల సహకారంతో చేపట్టారు.

## సూర్యాపేట వార్త

# మండలంలో జోరుగా సాగుతున్న ఇసుక దందా

*నూతనకల్,1జూన్,(ప్రభాతవార్త):*



యడవెల్లి ,తాళ్ల సింగారం గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.ఇసుకను అక్రమంగా త రలించడమే కారకుండా పెద్ద పెద్ద డంపులను ఏర్పాటు చేస్తున్నట్లు సవ ాచారం. సమాచారం తెలు సు కున్న రెవెన్యూ అధికారులు శ్రీని వాస రావు ఆదేశాల మేరకు ఆర్ఐ ప్ర సాద్ పలు ఇసుక డంపులను పరిశీలించి సీజ్ చేసినట్లు తెలిపారు.వెంకేపల్లి గ్రామానికి చెందిన బాత్క మల్లయ్య 20 ట్రాక్టర్లు, బాత్క లింగయ్య 18,సైరెడ్డి శంభారెడ్డి 16 ట్రాక్టర్ల ఇసుక డంపులతో పాటు గతంలో తాళ్ల సింగారం గ్రామానికి చెందిన కొంతమంది ఇసుక డంపులను సీజ చేసినట్లు వారు తెలిపారు. సీజ్ చేసిన డంపులను త్వరలో వేలం వేయనున్నట్లు తెలిపారు.

## వెన్నెల కుప్పలు కవితా సంపుటిని మల్లు నాగార్జునరెడ్డికి అందజేసిన

*పెన్‌పహాడ్,1జూన్,(ప్రభాతవార్త):*



మండల కేంద్రంలోని గాజుల మల్కాపురం గ్రామానికి చెందిన ప్రముఖ నవలా రచయిత బెల్లంకొండ శ్రీరామ్ తాను రాసిన వెన్నెల కుప్పలు కవితా సంపుటిని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ శ్రీరామ్ చిన్నతనం నుంచే కవితలు , నవలలు రాసేవారని ,నేడు ఈ స్థితికిఎదిగారని ,వారు రాసినవి వామపక్ష అభ్యుదయ భావాలతో కూడుకుని ఉన్నాయని,వారి రచనలు ఇతర భాసల్లోకి అనువదింప బడ్డాయని అన్నారు. శ్రీరామ్ మాతృమూర్తి సోమమ్మ అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపిలతో కలిసి గ్రామంలో ఆయనను కలిసి పరామర్శించారు. స్వంత ఇల్లులేని ఆయనకు ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని,కళాకారులకు ,రచయితలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనం ప్రతి నెల 25 వేల రూపాయలను శ్రీరామ్‌కు ఇవ్వాలని మల్లు నాగార్జున రెడ్డి కోరారు.

## ఘనంగా రాజగోపాల్ రెడ్డి జర్మదిన వేడుకలు

*నాగారం, జూన్ 01, ప్రభాతవార్త :*



మునుగోడు శాసనసభ్యులు కోవ టిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిక్కి శ్రీను ఆధ్వర్యంలో శనివారం నాగారం మండల కేంద్ర ంలో గనంగా నిర్వహించారు. సంద ర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు నిరు ఎదలకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసేవలో ముందుంటూ ఆయుం ారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆ దేవుని వేడుకు ంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క డారి సోమయ్య, ఆకుల శ్రీనివాస్ గౌడ్, చిప్పలపల్లి ఉపేందర్, కొమ్ము యాకస్వామి, చిప్పలపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# మాస్ కుంటలో వైభవంగా ఆంజనేయస్వామి జన్మదిన మహోత్సవం



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

శ్రీ ఆంజనేయ సహిత శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం మాసుకుంటలో శ్రీ ఆంజనేయ స్వామి జన్మదిన మహోత్సవం అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ పూజారి కృష్ణ పండ, పెరంబుదూర్ శ్రీధర్, అభిలాష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం విగ్నేశ్వర పూజ, మంటపారాధన, రుద్ర సూక్తము, మన్య సూక్త పారాయణము, చతుర్దశ ఆవర్త పూర్వక అభిషేకాలు(14 రకాల ద్రవ్యములు, ఫల పంచామృతాలతో) స్వామివారికి విశేషాలు అభిషేకం జరిగింది. అనంతరం రుద్ర హవనం, మన్య సూక్త హోమాలు నిర్వహించారు. చివరగా సహస్ర నాగవల్లి సహిత సహస్ర నామార్చన(ఒక వెయ్యి ఎనిమిది తమలపాకులతో) స్వామివారికి విశేష పూజ కార్యక్రమాలు జరిగాయి. పూర్ణాహుతితో పూజా కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, ధర్మకర్తలు చింతరాజు, గడ్డం నరేందర్, నీల కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, కౌన్సిలర్ కిరణ్, డిజిఓ అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి, కొత్త నరసింహ స్వామి, సభ్యులు జెట్లింగ్ కృష్ణ, కొత్త నరసిహ ఆరూరి చందు తదితరులు పాల్గొన్నారు. శ్యాంసుందర్ ఘటాన్ని ఆధ్వర్యంలో ప్రసాద వితరణ జరిగింది.

# సబ్ జైలును సందర్శించిన అధ్యక్షులు జయరాజు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, ప్రధాన జిల్లా న్యాయమూర్తి ఎ.జయరాజు భువనగిరిలోని సబ్ జైలును శనివారం సంద్శించారు. జైలులోని స్థితిగతులు, ఖైదీలకు అందిస్తున్న వసతులు, న్యాయ సహాయం అంశాలపై సమీక్షించి తగు సూచనలు చేశారు. జైలు సందర్శన కార్యక్రమంలో కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత, జైలు పర్యవేక్షణాధికారి పూర్ణచందర్ పాల్గొన్నారు.

**-జూన్ 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్**

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు, యాదాద్రి భువనగిరి డిసిపి ఎం.రాజేషన చంద్ర, డిప్యూటీ కలెక్టర్ జయశ్రీలతో రాజీపడదగు క్రిమినల్ కేసులు, భూసేకరణ కేసుల పరిష్కారానికి తీసుకొంటున్న చర్యలు, జూన్ 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లలో అత్యధిక కేసుల పరిష్కారానికై కృషి చేయాలని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు అన్ని క్రిమినల్, సివిల్, ట్రాఫిక్ చలాన, ఎక్సైజ్ కేసులు, బ్యాంకు లావాదేవిల, టెలిఫోన్ బకాయిలు, చెక్ బౌన్స్ కేసులు, అన్ని సివిల్ తగాదాలు పరిష్కరించనున్నట్లు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ప్రాంగాణములలో జూన్ 8వ తేదీ ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు.

# అవతరణ దినోత్సవ వేడుకలకు ముస్తాబైన కలెక్టరేట్

భువనగిరి ప్రభాతవార్త:



నేడు జరగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముస్తాబయింది. ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టరు కార్యాలయం ముస్తాబయింది. ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే జాతీయ పతాకావిష్కరణ గావించి పోలీసు గౌరవ వందనం స్వీకరించనున్నారు. అనంతరం ప్రసంగిస్తారు. తొలుత ఉదయం 8:30 గంటలకు జిల్లా కలెక్టర్ భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించనున్నారు.

# పల్లె దవాఖానకు సీలింగ్ ఫ్యాన్ బహుకరించిన మోత్కుపల్లి నవీన్ కుమార్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం పారుపల్లి పల్లె దవాఖానకు మోత్కుపల్లి యాదయ్య జ్ఞాపకార్ధంగా ఆయన కుమారుడు మోత్కుపల్లి నవీన్ కుమార్ సీలింగ్ ఫ్యాన్ శనివారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నేత ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు మోత్కుపల్లి బాల నరసయ్య, రావుల శ్రీనివాస్, గ్రామ యువకులు జూకంటి జానకిరాములు, భూపతి బాలకిషన్, కడారి శ్రీకాంత్, తాళ్లపల్లి శివాజీ, వైద్య సిబ్బంది చైతన్య, సులోచన తదితరులు పాల్గొన్నారు. మోత్కుపల్లి నవీన్‌ను పలువురు అభినందించారు.



# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

ఆలేరు ప్రభాతవార్త:



దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు కాంగ్రెస్ నాయకులు బీజాన భాస్కర్ అన్నారు. హనుమాన్ జయంతి వేడుకలు పురస్కరించుకొని శనివారం ఆలేరు పట్టణ కేంద్రం బిసీ కాలనీలో స్థానిక హనుమాన్ దేవాయలంలో భాస్కర్ దంపతులు ఆకు పూజ, ఆంజనేయ స్వామి చందన హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ దంపతులకు, బాలాచారి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యాపార వేత్తకు సన్మానం

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త గుండు శ్రీశైలంను హనుమాన్ జయంతి సందర్భంగా సన్మానిచారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఉమామహేశ్వర దేవస్థానం లడ్డు ప్రసాదాన్ని అందజేసి శాలువాతో సత్కరించి వంగపల్లి అంజయ్య స్వామి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు హెచ్ఎంటీవీ రిపోర్టర్ గుండు మహేందర్, సత్య రిపోర్టర్ గుండు మధుసూదన్, వార్త రిపోర్టర్ కూల్ల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా రాజ్ గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-పేద ప్రజలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 57వ జన్మదినం సందర్భంగా యువజన కాంగ్రెసన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట గిరీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు, వృద్ధులకు, మహిళలకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పార్లమెంటు సభ్యుడుగా ఉన్న సమయంలో భువనగిరి రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్దారని, ఈ ప్రాంతం అన్ని రకాల అభివృద్ధి చెందాలని కృషిచేసిన ఇలాంటి నాయకుడు రానున్న రోజులలో ఉన్నతమైన పదవులు పొందాలని, లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పడగల రేణుకా ప్రదీఫ్, యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి మధు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ముల్లానిషా, మచ్చ నరసింహ, హిరేకర్ శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



సురేంద్రపురిలోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం దేవాలయ చైర్మన్ కొండ ప్రతిభ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భగవాన్ హనుమాన్ సువర్చల కళ్యాణ మహోత్సవము భక్తజనుల సమక్షంలో కనుల పండుగగా వేద బ్రాహ్మణులచే నిర్వహించారు. అనంతరం ఆలయం తరపున అన్నదాన కార్యక్రమాన్ని కుందా ప్రతిభ కుటుంబ సభ్యులు ప్రారంభించారు.

# తెలంగాణ అమరులకు ఘన నివాళులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి పట్టణంలో కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం అమరవీరుల స్థూపం వద్ద పుష్ప గుచ్చులు సమర్పించి అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జడల అమరేందర్ గౌడ్, కొలుపుల అమరేందర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, భువనగిరి పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్, భువనగిరి బీఆర్ఎసన మండల పార్టీ అద్యక్షులు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, నాయకులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, అబ్బగాని వెంకట్ గౌడ్, సిద్ధుల పద్మ, కస్తూరి పాండు, ఇట్టబోయిన గోపాల్, ఖాజ ఉద్దీన్, ఇక్బాల్ చౌదరి, కుశంగల రాజు, కంకల కిష్టయ్య, పాండు, సుధగాని రాజు, తాడెం రాజశేఖర్, కాజాం ముజీబ్, నాగు, బబ్లూ, సురేష్, సుభాష్, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలపై ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు భరోసా కల్పించాలి

## - విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే మౌలిక వసతులు కల్పించాలి
## ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నేరేడుచర్ల జూన్ 1 ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యాలయాలపై ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు భరోసా కల్పించాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన శనివారం నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాలయాల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని, విద్యార్థులతల్లిదండ్రుల్లో చైతన్యం తెస్తూ విద్యార్థుల సంఖ్యను పెంచడానికి స్థానిక ప్రజా ప్రతినిధుల నుండి ఎమ్మెల్యే వరకు చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ప్రభుత్వానిది, ప్రజా ప్రతినిదులది అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్య బోధించే విషయం తల్లిదం డ్రులకు అవగాహన లేదని ఈ విషయంపై ప్రభుత్వం ప్రకటన ద్వారా అవగాహన కల్పించాలని కోరారు. పాఠశాలల్లో విదా ్యర్థుల సంఖ్య తగ్గకుండా ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు పాఠశాలలు మూతపడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో సిబ్బంది పని చేయక పోవడం వల్లనే మూత పడుతున్నాయని అభిప్రాయం ఉందని ఆది కొంతమేరకేనని ప్రభుత్వం విదా ్యలయాలకు కావలసిన నిధులు, వసతులు కల్పించకపోవడమే కారణమన్నారు. గత మూడు సంవత ్సరాల నుండి ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తామని చేయలేదని ఎక్కువ ఉపాధ్యాయులు ఉన్నచోట ఎక్కువగా ఉన్నారని ఉపాధ్యాయులు లేనిచోట తక్కువగా ఉన్నారని అదే పరిస్థితి కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని సబ్జక్టుకు ఉపాధ్యాయులు ఉన్నపుడే విద్యార్థులు చేరుతారని ప్రభుత్వం ఏమో గెస్ట్ అధ్యాపకులను విద్యార్థుల సంఖ్యను బట్టి నియమిస్తామని చెపుతుందని అయితే అధ్యాపకులు లేకపోవడంతో కళాశాలల్లో విద్యార్థులు చేరడం లేదన్నారు. గత ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. పాఠశాల స్థాయిని బట్టి ప్రభుత్వం నిర్వహణ బిల్లులు కేటాయిస్తుందని ఆ బిల్లులను కూడా సకాలంలో చెల్లించడం లేదని విద్యా సంవత్సరానికి ప్రారంభానికి ముందే 50 శాతం నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాఠశాలల ప్రారంభం నుండి చేపట్టిన బడిబాట కార్యక్రమం కాగితాలకే పరిమితం అవుతుందని అలా కాకుండా చిత్తశుద్ధితో పాఠశాలల్లో విద్యార్థులు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేజీ లేని పిజీ లేని గురుకుల పాఠశాలల వల్ల ఉపయోగం లేదన్నారు. ప్రభుత్వ బడులు నిలబడాలి, చదువులో అంతరాలు పోవాలనేది తమ వేదిక లక్ష్యమన్నారు. ప్రభుత్వ సంస్థలను నిలబెట్టే బాధ్యత స్థానిక ప్రజా ప్రతినిధుల నుండి ఎమ్మెల్యేలది అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ పౌరస్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.మంగ, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి, హుజూర్‌నగర్ ప్రాంతీయ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శులు సుంకరి క్రాంతికుమార్, డి.పద్మావతి, టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిఎస్.అనిల్‌కుమార్, ప్రధానోపాదా ్యయుడు ఎల్.శ్రీనివాసరావు, టిఎస్ యుటిఎఫ్ నాయకులు సైదిరెడ్డి, నాగండ్ల నర్సింహారావు, ఆర్.రాంబాబు, పి.వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల బాధ్యులు కొదమగుండ్ల నగేష్, నీలా రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

# ఆక్రమణకు గురవుతున్న చెరువులను కాపాడాలి

మేళ్లచెరువు జూన్ 1 ప్రభాతవార్త

మండలంలోని రాఘవాపురంలో శనివారం జరిగిన మండల స్థాయి సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు సమావేశంలో జిల్లా బాధ్యులు వట్టెపు సైదు లు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో, రాఘవాపురంలో అక్రమణకు గురవుతున్న చెరువులను యుద్ధప్రాతిపదికన కాపాడాలని కోరారు. చెరువుల ఆక్ర మణల వల్ల చెరువులన్నీ చిన్నవిగా మారిపోతునా ్నయని, నీటి నిల్వ తగ్గుతుందని, దీనివల్ల చెరువు కింద భూములకు పంట దిగుబడి తగ్గుతుందని, చేపలకు, చె రువుల్లో నీరు తాగే పశువులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల ఆక్రమణలను కాపాడాలని కోరుతూ మండల అధికారులకు వినతి ప త్రాలను అందజేశారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రైతులంతా భూసార పరీక్షలు చేయించుకోవాలి

మేళ్లచెరువు జూన్ 1 ప్రభాతవార్త

మండల ంలోని వేపలమాదారంలో శనివారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులంతా రెండు సంవ త్సరాల కొకసారి ప్రతి రైతు తన భూమి నాలుగు మూలలా మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేయించుకొని దానికి అనుగుణంగా ఎరువులు వాడా లని సూచించారు. దీనివల్ల ఎలాంటి ఎరువులు వాడవలసింది తెలుస్తుందని, పంట దిగుబడి పెంచుకోవచ్చని అన్నారు. తొలకరి వరా ్షలకు లోతైన వేసవి దుక్కులు చేసుకొని పశువుల ఎరువులు, పచ్చిరొట్ట , జీలుగు, జనుము, పిల్లిపెసర ఎరువులను, గొర్రెల, మేకల పెంటలను భూములకు సమకూర్చాలని, దీనివల్ల భూసారం పెరుగుతుందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించేందుకు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించాలన్నారు. విత్తనముల ఎంపికలో, ఖరీదులో అన్ని జాగ్రత్తలు తీసుకొని నాణ్యమైన విత_్తనాలను సమకూరు ్చకోవాలనా ్నరు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో హనుమజ్జయంతి ఉత్సవాలు

## జై హనుమాన్ నినాదాలతో పోటెత్తిన భక్తులు

నేరేడుచర్ల జూన్ 1 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణం, మండలంలో గల ఆలయాల్లో శనివారం . హనుమజ్జయంతి ఉత్స వాలను అత ్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో, కోదండ రామాలయంలో, పాత నేరేడుచర్లతోపాటు వివిధ గ్రామాలలో దేవాలయాల్లో హనుమజ్జయంతి ఉత్స వాలను నిర్వహించగా జై హనుమాన్ నినాదాలతో భక్తులు పోటెత్తగా ఆలయాలు కిక్కిరిసి పోయాయి. స్థానిక శివాలయంలో ఉన్న హనుమాన్ దేవాలయంలో పూజారులు ఓంకార్, ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, ఆకుపూజలు చేయగా ఖమ్మంకు చెందిన సుందరకాండ శ్రీనివాస్‌చే హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త వెంపటి వెంకన్న కరుణ దంపతులు విరాళంగా ఇవ్వగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



శ్రీకోదండ రామాలయంలో ఆలయ పూజారి ఆశీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, కొణతం సత్యనారాయణరెడ్డిలు పర్యవేక్షించారు.

# ఎన్నికల నిబంధనలకు లోబడి ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి

మేళ్లచెరువు జూన్ 1 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన మండల స్థాయి సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా వ వేడుకలను ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలని, అన్ని గ్రామపంచాయితీ కార్యాలయాల్లో, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలు ఆవిష్కరించాలని కోరారు. ఈ ఆవిర్భావ కార్య క్రమాల్లో ఉద్యమకారులను, వారి తా ్యగాలను స్మరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# శ్రీపంచముఖ ఆంజనేయస్వామివారికి వైభవంగా లక్ష మల్లె పూలతో

## అభిషేకములు, అర్చనలు

మేళ్లచెరువు జూన్ 1 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామివారి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి కార్యక్రమాల్లో భాగంగా లక్ష మల్లె పూవులతో అభిషేకములు, అర్చనలు,హనుమా చాలీసా పారాయణములు, గోమాత పూజలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీఆరోగ్య హనుమంతుని ఆలయంలో సింధూరంతో, వివిధ పుష్పాలతో అలంకరణ, 108 వడలతో, 108 అరటిపండ్లతో సహస్రనామ అర్చనలు, పారాయణములు, దైవనామ స ్మరణ భజనలు, గుడిసేవలు ఘనంగా జరిగాయి. మండలంలోని వెంకటరామాపురం, ఎర్రగట్టు తండ, వేపలమాదారం, రేవూరు, రామాపురం, యతిరాజపురం తండ, వెల్లటూరు కాలనీ, రాఘ ్వాపురం, హేమ్లతండా, జగ్గు తండా, కప ్పలకుంట తండా, దుబ ్బతండ, కందిబండ, నల్ల బం డగ ్గాడెం, గాంధీనగర్ తండ ్ాల తోపాటు పరిశ్రమ కాలనీల్లో గల ఆలయాల్లో హనుమాన్ జయంతి ఉత ్సవాలు, ఊరేగింపులు, ఉతా ్సహభరితంగా కన్నుల పండువగా జరిగాయి. గ్రావ ్యగ్రామాన అన ్న ప్రసాద వితరణ కార్యక్రమం భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ కార్య క్రమాలలో కొంకపాక రాధ ాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ, ప్రసాదాచా ర్యులు, మోహనకృష్ణమాచార్యులు, శెట్టి రాజకుమార్, రంగ భట్టంాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# వడదెబ్బతో వ్యక్తి మృతి

తుంగతుర్తి, జూన్ 1 ప్రభాతవార్త:

మండలంలోని వడదెబ్బతో పోలేపాక ఉప్పలయ్య(57) మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల ఎండ తీవ్రతతో చనిపోయారని తెలిపారు. ఈయనకు భార్య వెంకటమ్మ, ఇద్దరు కుమార్తెలు, పుష్పలత, ప్రేమలత, ఒక కుమారుడు నాగరాజులు ఉన్నారు.



# ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్న విద్యాశాఖ

తుంగతుర్తి, మే 31 (ప్రభాతవార్త):
వాతావరణం సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్రంలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వాలు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ అటవీ విధానానికి అనుగుణంగా 33శాతం పచ్చదనాన్ని పెంపొందిస్తూ ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని గత ప్రభుత్వాలు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. మొక్కలు నాటే కార్యక్రమం ఓ యజ్ఞంలా చేపట్టాలని కూడా తెలియజేశారు. ఇంతగా చెట్ల పరిరక్షణ కోసం ప్రభుత్వాలు ఆరాట పడుతుంటే కొందరు ఆ చెట్లను నరికివేసి సొమ్ములు చేసుకుంటున్నారు. అది కూడా ప్రభుత్వ పాఠశాలల్లోని చెట్లను సైతం నరికివేస్తూ అక్రమంగా అమ్మేస్తుండటంతో పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండల పరిధిలోని తూర్పుగూడెం ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో ఏండ్ల క్రితం ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. అవి పెరిగి మహావృక్షాలుగా మారాయి. ఆ పాఠశాలలో విధులు నిర్వర్తించే ప్రధానోపాధ్యాయులు ఎలాంటి ప్రకటన లేకుండానే చెట్లను నరికివేయించారు. పాఠశాల ఆవరణంలో ఉన్న ఆ మహావృక్షం పక్కనే మరో చెట్టు కూడా ఉంది. అయినా నరికివేయబడినటు వంటి చెట్టు అడ్డంగా ఉందని, పిల్లలపై పడుతుందేమోనని, పాములు చెత్తచెదారం బాధతో పాటు కోతులు వాటర్ ట్యాంకు పైకెక్కి ధ్వంసం చేస్తున్నాయని సాకులు చెప్పి ఇలా అక్రమంగా నరికివేయించడం పలు విమర్శలకు తావిస్తోంది. ఆ చెట్లు ఎండనూ లేదు..వేర్లు బయటకు రాను లేదు... ఆరోగ్యవంతంగా ఉన్న ఈ చెట్లను కోతకు గురిచేసి నేలకు ఒరిగేలా చేసేశారు. అతిపెద్ద చెట్టు మొద్దులను ట్రాక్టర్లకు లోడ్ చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు అమ్మేసుకుంటున్నారని గ్రామస్తులు వాదన. నిర్లక్ష్యంగా సమాధానం



చెప్పిన ఎంఈవోఇట్టి విషయంపై మండల విద్యాశాఖ అదికారిని ఓ విలేకరి చరవాణి ద్వారా వివరణ కోరగా ఆ పాఠశాలకు నాకేమి సంబంధం. నేను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుని కాదు, నన్నెందుకు అడుగుతున్నారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుని అడగండి ఆ తరువాతే నా వద్దకు రండి అని నిర్లక్ష్య ధోరణితో సమాధానం చెప్పారు. స్వాక్షాత్తు మండల విద్యాశాఖ అధికారే ఇలా మాట్లాడితే ఇక పాఠశాలలో ఉన్న సమస్యలపై ఎవరిని సంప్రదించాలిన ఆ విలేకరి ఆలోచనలో పడ్డారు. ఏది ఏమైనా పాఠశాల కమిటీ, గ్రామ కార్యదర్శి, గ్రామస్తులు తీర్మానం లేకుండా 15 సంవత్సరాల వయస్సు గల చెట్లను నరకడం బాధాకరమైన విషయమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జూన్‌లో పాఠశాలలు పునఃప్రారంభమవుతున్న సందర్భంగా పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఎక్కడ సేద తీర్లాని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా మండల విద్యాశాఖ అధికారి నిర్లక్ష్య దోరణిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొండమల్లేపల్లి, జూన్ 1 (ప్రభాతవార్త):



కొండమల్లేపల్లి పట్టణంలోని సాయికృప ఫంక్షన్‌హాల్‌లో ఆదర్శ విద్యా నిలయం 2003-2004 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. 20 సంవత్సరాల తరువాత అందరు విద్యార్థులు కలిసిమెలిసి కార్యక్రమాన్ని ముందుకు తీసుకపోవడం జరిగింది. విద్య ద్వారా జీవితంలో ఎదిగిన ప్రతీ ఒక్కరికి పాఠశాల విద్యయే పునాది. అలాంటి పాఠశాల నుండి వారు నేర్చుకున్న విద్యాబుద్ధులు, పాఠశాలలోని వారి జ్ఞాపకాలను నెమరువేసుకోవడం జరిగింది. 20 సంవత్సరాల తరువాత తమను గుర్తు పెట్టుకుని పిలవడం చాలా గొప్ప విషయమని ఉపాధ్యాయులు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యా నిలయం ప్రధానోపాధ్యాయులు వనం భిక్షపతి, కరస్పాండెంట్ వినోద, ఉపాధ్యాయులు పెద్దన్న, సోమన్న, శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, యాదగిరిరెడ్డి, సీతారాం, పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు పాఠశాలలో చేర్పించడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలి

కొండమల్లేపల్లి, జూన్ 1 (ప్రభాతవార్త):



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి నందు సన్నాహక సమావేశం ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ వసుకుల సుమలత పాల్గొన్నారు. విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షులు మాట్లాడుతూ పాఠశాల అకాడమీ విద్యా సంవత్సరానికి బడిబాట కార్యక్రమానికి అందరూ బాధ్యతగా తీసుకుని మంచి ప్రణాళికతో నడవాలని అధిక మొత్తంలో అడ్మిషన్లు జరిగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొర్ర లోక్యానాయక్, గిరి, లక్ష్మయ్య, నల్ల నరసింహ, సైదానాయక్, సీతారాం పాల్గొన్నారు.

## ఆశాలకు పరీక్ష పెట్టే ఆలోచనను విరమించుకోవాలి

### -సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మీనారాయణ

పెద్దవూర, జూన్ 1 (ప్రభాతవార్త):
ఆశాలకు ఎగ్జామ్ పెట్టే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పెద్దవూర మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా గిరిజన ప్రాంతాల్లో 19 సంవత్సరాలుగా మైదాన ప్రాంతాల్లో ఆశావర్కర్లు వైద్య ఆరోగ్యశాఖ అనుబంధంగా ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. కరోనా కాలంలో కూడా తమ ఆరోగ్యాలను ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందించారన్నారు. ఆశాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఎన్నికల ముందర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆదేవిధంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కె.బషీర్, ఆశా యూనియన్ నాయకులు ఎల్.వెంకటమ్మ, ఎం.సత్తమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డి జన్మదినం రక్తదానం

మోత్కూర్ (ప్రభాతవార్త):



మోత్కూర్ మండల కేంద్రంలో శనివారం మాజీ పార్లమెంట్ సభ్యుడు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మోత్కూర్‌లో జిల్లా యూత్ కాంగ్రెసన నాయకుడు కారుపోతుల వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాజన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం ప్రారంభించి, 63 మంది కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుజ్జం లక్ష్మీనరసింహారెడ్డి, కంచర్ల యాదగిరి రెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిపెద్ది మల్లారెడ్డి, తీగల నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, పైళ్ల నర్సిరెడ్డి, తండా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి

వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## లక్ష్మీచంద్ర టౌన్‌షిప్‌ను ప్రారంభించిన కెఎల్ఆర్

పెద్దవూర, మే 31 (ప్రభాతవార్త):
మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీచంద్ర టౌన్‌షిప్‌ను మాజీ జడ్పీవైస్‌ఛైర్మన్ కర్నాటి లింగారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. పెద్దవూర అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందడానికి అవసరమైన అన్ని వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. విద్యావంతుడు, యువకుడు బోయ సాహిత్ రెడ్డి లక్ష్మీచంద్ర టౌన్‌షిప్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సాహిత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అతి తక్కువ ధరలో డీటీసీపీ లేఅవుట్ అన్ని వరి మ్షష్టతో నూతనంగా వెంచర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అవసరం ఉన్న వారికి ఇండ్లు కూడా కట్టించి ఇస్తామన్నారు. అతి తక్కువ ధరలో అధునాతన వసతులతో కూడిన ఇంటిని నిర్మించి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బోయ వీరారెడ్డి, భయ్యా నరేందర్‌రెడ్డి, అబ్బిడి కృష్ణారెడ్డి, గజ్జల లింగారెడ్డి, కర్నాటి మదుసూదన్‌రెడ్డి, జాన్‌రెడ్డి, వినోద్ రెడ్డి, పూర వెంకన్న, శంకర్, వెంకట్ రెడ్డి, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

తుంగతుర్తి, జూన్ 1 (ప్రభాతవార్త):
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం హనుమాన్ చిత్రపటంతో వీధుల గుండా జైశ్రీరామ్ జైహనుమాన్ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు శేషశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల సంజీవ, ఒరుగంటి సత్యనారాయణ, ముత్యాల వెంకన్న, మల్లయ్య, ఎల్లబోయిన భిక్షం, ఎల్లబోయిన శ్రీను , పెదబోయిన అజయ్, నారాయణదాసు, నాగరాజు, నారాయణదాసు, నరసయ్య, వెంకటరామ నర్సయ్య, పెండెం రామ్మూర్తి, తల్లాడ శ్రీను, పులిపంపుల సైదులు, మల్లేపాక సాయిబాబా, రాంరెడ్డి, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

తుంగతుర్తి, జూన్ 1 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన బాలగాని మల్లికార్జున్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు ఎక్కి జారిపడి చికిత్స పొందుతూ మరణించడంతో ఆ కుటుంబానికి భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అండగా నిలిచారు. ఈ మేరకు మండల బీజేపీ నాయకుల ద్వారా రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మండల అధ్యక్షులు గాజుల మహేందర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పులుసు వెంకటనారాయణ, తాళ్లపల్లి యాదగిరి, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ ఉప్పలయ్య, గుండగాని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణం కరపత్రం ఆవిష్కరణ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని అతి పురాతన మహిమాన్విత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయం మఠంలో ఈనెల 9వ తేదీ ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నేస్తం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి ఆవిష్కరించారు. ఉదయం 10 గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభమవుతున్నట్లు ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు మహంత్ సత్యనారాయణ దాస్ వైష్ణవ్, మహంత్ రామేశ్వర్ దాస్ వైష్ణవ్, మహంతు గౌరవ దాస్ వైష్ణవ్‌లు కళ్యాణ్ ఉత్సవ తంతు జరుపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేస్తం సభ్యులు, స్థానిక పెద్దలు, యువకులు, హనుమాన్ మాలాధారణ భక్తులు, స్వచ్ఛంద సంస్థల



వారు, వ్యాపారులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. కళ్యాణ తంతు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు నేస్తం సభ్యులు చెప్పారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలో శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఉన్నత పాఠశాల 2003-2004 సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు సీసీ కెమెరాలు అందజేస్తామని చెప్పడం జరిగింది. అలాగే పాఠశాలలో పనిచేసే ఆయమ్మ శాంతమ్మకు రూ.5వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సింగనబోయిన



సత్యనారాయణ, ఉపాధ్యాయులు పట్నం కృష్ణకుమార్, కే.మహేష్, విష్ణు, సోమవారపు లక్ష్మీనారాయణ, దోర్నాల శ్రీనివాస్, ఏలే ఉమా శంకర్, దేవరకొండ అశోక్, దామోదర్, నోముల బస్వారెడ్డి, నామిని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపురంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు

### -ఇరుముడి కట్టుకొని కొండగట్టుకు బయలుదేరిన హనుమాన్ స్వాములు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలో గల పాత ఆంజనేయ స్వామి మందిరంలో ఆంజనేయ స్వామికి ఆంజనేయ స్వాములు, గ్రామ భజన భక్తమండలి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అత్యధికంగా పాల్గొన్నారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆంజనేయ స్వామి మల దారం చేసిన స్వాములు ఇరుముడి పూజ నిర్వహించి ఇరుముడి కట్టుకున్నారు. అనంతరం గ్రామస్తులందరికీ అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి మాజీ ఒకటో వార్డు నెంబర్ పల్లెపాటి సత్యనారాయణ, మమత దంపతులు, కారే రాజశేఖర్, శ్రీవాణి దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అత్యధికంగా పాల్గొన్నారు.

# వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

### - పలుచోట్ల అన్నదానాలు

### - భక్తులతో కిక్కిరిసిపోయిన దేవాలయాలు

హుజూర్‌నగర్‌టౌన్/ రూరల్ జూన్ 1 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంతోపాటు మండలంలోని పలు దేవాలయాల్లో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని వేణుగోపాలసీతారామచం ద్ర స్వామి ఆలయంలో అలాగే గోవిందపురంలోని అభయాంజనేయస్వామి దేవాలయం, గోపాలపురం ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు చేయడంతోపాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గోవిందపురంలో హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ఐ జి.ముత్తయ్య ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఈవో కొండారెడ్డి, చలపతిరావు, కోలపాటి వెంకటేశ్వర్లు, తనీ ్నరు మల్లికార్జున్, జక్కుల శంభయ ్య, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి,



పాలడుగు ధనుంజయ్, కోల నాగేశ్వరరావు, ములకలపల్లి రాంగోపి, రాయల వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, సి ద్ధంశెట్టి శ్రీనివాస్, గొర్రె వీరబాబు, గిన్‌రెడ్డి వెంకటరెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, దేవరం రవీందర్‌రెడ్డి, బండారు శ్రీనివాస్, పోతుల జ్ఞానయ్య, రాజు, అర్చకులు పా ల్గొన్నారు.

## విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో రైతులకు విత్తనాల కొనుగోలుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలపై అవగాహన కలిగి ఉండాలని ఏఈఓ ఉమారాణి అనానరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తనాల ప్యాకెట్‌పై వివరాలను సరిచూసుకోవాలన్నారు. విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకొని పంటకాలం పూర్తియ్యేవరకు దాచుకోవాలన్నారు. ఎవరైనా లూజు విత్తనాలు అమ్మితే వాటిని తీసుకోకూడదాని, విత్తనాలు అమ్మే వారి సమాచారం వ్యవసాయ శాఖ వారికి చేరవేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## పోస్టల్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా సురేష్

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 1 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ సబ్ పోస్టాఫీస్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్‌గా గౌని సురేష్‌గౌడ్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్‌లో విధులు నిర్వహించి బదిలీపై హుజూర్‌నగర్‌కు వచ్చారు. హుజూర్‌నగర్‌లో పనిచేస్తున్న జి.సందీప్ నిర్మల్ సబ్ డివిజన్‌కు బదిలీపై వెళ్లారు. ఉద్యోగ బాధ్య తలు చేపట్టిన సురేష్‌గౌడ్ మాట్లాడుతూ పోస్టల్ శాఖ పథకాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని అలాగే పోస్టల్ శాఖకు ఆదాయాన్ని పెంచేందకు కృషి చేయాలని కోరారు. హుజూర్‌నగర్‌లో సిబ ్బందికి, ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటానని, పోస్టల్ సమస్యల విషయంలో ప్రతి ఒక ్కరికి వా టి పరిషా ్కరానికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పోస్టల్ సిబ ్బంది ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి ఆ హ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మెయిల్ వర్షల్ జి.కోటయ్య, ఎస్‌పిఎం ఖాజావలి, పోస్ట్‌మెన్‌లు, జిపిఎస్ సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లేబర్‌కార్డు కార్మికులకు వైద్య పరీక్షలు

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 1 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలో లేబర్ కారు ్డ కలిగి ఉన్న కార్మికులందరికీ కామన్ సర్వీస్ సెంటర్ సిబ్బంది శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్టట్టణంలోని సిఐటియు కార్యాల యం, 5వ వార్డులో ఉన్న 72 మంది కార్మికులకు థైరాయిడ్, క్యాన్సర్, ఇసిజి, హెపటైటిస్ బి, బ్లడ్ గ్రూప్, బ్లడ్ పిక్చర్, వినికిడిపరీక్ష, హెచ్ఐవి, విటమిన్ డి వంటి 52 పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ తారకరత్న, క్యాబ్ కోఆర్డినేటర్ రాకేష్, సిబ్బందివినయ్, భరత్, ప్రశాంత్, నవీన్, సాయి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## 3న లోక్ అదాలత్ సన్నాహక సమావేశం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 1 ప్రభాతవార్త

జూన్ 8వ తేది శనివారం నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహణ కక్షిదారుల కేసులు రాజీ విషయంలో తీసుకోవలసిన చర ్యల గురించి చర్చించడానికి ఈనెల 3వ తేది సోమవారం ఉదయం స్థానిక కోర్టు ప్రాంగణంలోన్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీల, వివిధ బ్యాంకుల లీగల్ రిప్రజెంటేటివ్‌లతో సమావేశం ఏర్పాటు చేసినట్లు రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్యామ్ శ్రీ శనివారం తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్‌లు పాలొ ్గంటారని ఆమె పేర్కొన్నారు. న్యాయవాదులు, ఇనూ ్సరెన్స్, బ్యాంకుల తరపున వాదించే న్యాయవాదులుఆమె ఈ సందర్భంగా కోరారు.

## అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా తుర్కపల్లి శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం, ఆకు పూజ, సింధూర పూజ, చందనాభిషేకం నిర్వహించి మధ్యాహ్నం శోభాయాత్రను గ్రామ పురవీధుల గుండా గ్రామం మొత్తం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జై శ్రీరామ్ అంటూ భఖ్తులు చేసిన శబ్దానికి తుర్కపల్లి ప్రాంతమంతా మారు మోగింది. జైశ్రీరామ్ అంటూ భక్తితో సంస్కృతిక కార్యక్రమాలుతో పాటు భక్తి గీతాలు ఆలపిస్తూ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు







మొదటి పేజీ తరువాయి

ఆలయాల్లో మూడు నాలుగు గంటలపాటు భక్తులు వేడుకలను తిలకించి పులకించి పోయారు. హనుమజ్జయంతి రోజు భక్తులు ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. రామనామ జపం చేస్తారు. హనుమంతుడి జన్మ వృత్తాంతము శివ మహాపురాణము, రామాయణము గ్రంధాలలో అనేక గాథలతో వివరించబడింది. హిందూ పురాణ కథల ప్రకారం పుంజిక స్థల అనే అప్సరస అంజన అనే వానర కాంతగా జన్మించింది. కేసని అనే వానర వీరుడు ఆమెను వివాహమాడాడు. సంతానం కొరకు వారు భక్తితో శివుడిని ఆరాధించారు. ఈ నేపథ్యంలో వాయుదేవుడు శివుని తేజమును పండు రూపంలో అంజనకు ఇచ్చాడు. అంజనకు జన్మించినందున వాయు సుతుడని అంటారు. హనుమంతుడి జన్మ వృత్తాంతానికి సంబంధించి మరెన్నో కథలు ఉన్నాయి. దేశంలో అత్యధిక భక్తుల చేత నిత్యం ఆరాధించబడుతున్నాడు ఆంజనేయుడు. పురాణాల్లో ఏ దేవుడికి లేని ప్రత్యేకత ఆంజనేయుడికి ఉంది. ఆంజనేయుడు వ్యాకరణ శాస్త్ర పండితుడు. చిన్నతనంలోనే సూర్యని వద్ద కటోర దీక్షతో విద్యను నేర్చుకున్నాడు. అందరికీ ఆదర్శుడు. మంచి వాక్యాతుర్యము ఉంది. లంకలో రావణుడికి నీతి వచనాలతో హితబోధ చేశాడు హనుమంతుడు. నమ్మిన వారి కోసం ఏమైనా చేసే త్యాగనిరతి, మంచి సుగుణాలు, గురువు పట్ల నిస్వార్థ భక్తి భావన, ధర్మం కోసం శ్రమించే వీరత్వము, ఆత్మవిశ్వాసంతో విజయం సాధించే లక్షణాలు హనుమంతుడులో స్పష్టంగా కనిపిస్తాయి. ఎంత బలవంతుడైనప్పటికీ సాధారణ జీవితం గడిపేలా అందరికీ ఆదర్శంగా నిలిచాడు. లంకను సగం కాల్చిన, సముద్రాన్ని దాటినప్పటికీ, సీతమ్మను తీసుకువచ్చే బలం ఉన్నప్పటికీ ఎప్పుడు కూడా గొప్పలు చెప్పలేదు, పొంగిపోలేదు. ఆత్మవిశ్వాసంతో విజయాలను సాధించాడు. శ్రీరామ భక్తుడిగా రామకార్యాన్ని సఫలం చేశాడు. ఆకాశమార్గంలో ధీరుడై హనుమంతుడు పయనించాడు. ధైర్య సాహసాలతో లంకా దహనం చేశాడు. లంకను తిరిగి రాస్తే కాలం అవుతుంది. ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న హనుమంతుడు అందరికీ ఆదర్శంగా నిలవడంతో హనుమ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో తహశీల్దార్ రోడ్లో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవంతుడి కృపకు పాత్రులు అయ్యారు. బొడ్రాయి బజార్లో శ్రీ వేదాంత భజన మందిరంలో భక్తుల కోలాహలం కనిపించింది. దర్శనం కోసం క్యూలో నిలుచుకున్నారు. శ్రీరామ్ సేవా ట్రస్టు అలంకార్ బజార్ ఆద్వర్యంలో మొదటిసారిగా అనుమతి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సుధాకర్ పివిసి ఎండి మీలా మహాదేవ్ దంపతులు ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి, నకిరేకల్, నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో హనుమ జయంతి వేడుకలు అంబరాన్ని అంటాయి. ప్రముఖులు ఆలయాలను సందర్శించి అభిషేకాలు, ఆకు పూజల్లో పాల్గొన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో సైతం హనుమజ్జయంతి వేడుకలు జరిగాయి. మిర్యాలగూడ నియోజకవర్గంలోని తుంగపాడు గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాధవి దంపతులు ఆంజనేయ స్వామి దేవాలయంలో చేపట్టిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు కూడా చేపట్టారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో జయంతి వేడుకలు ముగిశాయి.

## విద్యార్థుల నమోదు

# పెంపే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా జూన్ 3న గ్రామస్థాయిలో స్థానిక అధికారులు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సభ్యులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించుట జూన్ 4న ఇంటింటికి వెళ్లి గత ఏడాది డ్రాప్ అవుట్ అయిన పిల్లలను నమోదు చేయుట జూన్ 5 నుండి 10 వరకు ఇంటింటికి తిరుగుతూ బడి ఈడు పిల్లలను నమోదు చేసుకోడంతో పాటు అంగన్వాడీలో ఉన్న పిల్లలను నమోదు చేసుకోవడం జూన్ 11న గ్రామసభ నిర్వహించి సమీక్షించుట జూన్ 12 నుండి బడి గంట మోగనున్న దృశ్య బడులను అలంకరించుకొనుట జూన్ 13న ఫౌండేషన్ న్యూమరైజేషన్ నిర్వహించుట, 14న ఒకటవ తరగతిలో చేరిన పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించుట, 15న బాలిక విద్యా దినోత్సవం నిర్వహించడంతో పాటు మొక్కలు నాటేకార్యక్రమం చేపట్టుట. జూన్ 18న డిజిటల్ క్లాస్ రూమ్ నిర్వహణ, జూన్ 19న క్రీడా దినోత్సవంతో బడిబాట కార్యక్రమం ముగుస్తుందని, ప్రత్యేక కార్చాచరణ షెడ్యూల్‌లో అధికారులు పేర్కొన్నారు. కాగా జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ డీఈఓ, మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంఈఓ, మండల నోడల్ అధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్‌లు, సభ్యులు గ్రామంలో గ్రామస్థాయి అధికారులు, ఉపాధాయులు దాతల భాగస్వామ్యంతో జిల్లాస్థాయిలో జిల్లా స్థాయి, కమిటీ మండల స్థాయిలో మండల స్థాయి కమిటీ, గ్రామ స్థాయిలో గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకొని బడిబాటను విజయవంతం చేయాలని అధికారులు సూచించారు. గత ప్రభుత్వం విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలను మూసివేసింది. బాగా నూతనంగా వచ్చిన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మూసివేసేది లేదని, ప్రతి గ్రామంలో తండాలో పాఠశాలలను తెరవాల్సిందేనని ప్రకటించింది. ఈ నేపథ్యంలో మూసివేసిన పాఠశాలలు తెరుచుకోనున్నాయి. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఉపాధ్యాయులు బలోపేతం చచేయాలని, ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు సాగుతుంది. ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు ఇప్పటికే జిల్లా కేంద్రాలకు చేరాయి. బడి ప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు, దుస్తులు సరఫరా చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. కొత్త ప్రభుత్వంలో ప్రారంభమయ్యే నూతన విద్యా సంవత్సరం విద్యార్థుల నమోదుతో పాఠశాలలు కళకళలాడాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# నా చివరి రక్తపు బొట్టు వరకు మీతోనే నా ప్రయాణం









ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న వేముల వీరేశం

**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి :** జన్మదినం సందర్భంగా గవర్నర్ సీఎం మంత్రి ఎమ్మెల్యే వేముల వీరేశం తన జన్మదిన సందర్భంగా శనివారం గవర్నర్ రాధాకృష్ణన్ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిలను హైదరాబాదులోని వారి నివాసాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేములకు గవర్నర్ సీఎంలతోపాటు మంత్రి కోమటిరెడ్డి జానారెడ్డి శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని శ్రమస్తున్న మీరు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ప్రజలకు సేవలు అందించాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకున్నారని వారు పేర్కొన్నారు. అనంతరం నకిరేకల్లు చేరుకొని తన 47వ జన్మదినం పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలోని శ్రీ కనరకదుర్గ ఆలయంలో అమ్మవారి దర్శించుకుని ఆంజనేయ స్వామి శివాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అభిమానుల నడుమ భారీ ర్యాలీతో కోలాటాలు ఆటపాటలతో అభిమానులకు కేరింతల నడుమ క ఓలాహాలంగా మెయిన్ రోడ్డు నందు గజమాలతో సత్కారం పొంది పండగ కూడా వరకు భారీ ర్యాలీ నిర్వహించి జన్మదిన వేడుక సభకు హాజరై ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. అనంతరం వేముల వీరేశం మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ఈ రోజు ఉదయం కోమటిరెడ్డి వెంకటరెడ్డి జనారెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు తీ స ుకో వ డ ం జరిగింది. నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించారు. అందుకు ధన్యవాదాలు ఈ రోజు ఉదయం కోమటిరెడ్డి వెంకటరెడ్డి జనారెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. న్ను అత్యధిక మెజార్టీతో గెలిపించారు. అందుకు ధన్యావాదాలు నిత్యం నేను సేవకుడిగా ఉంటా నేను రాజకీయాల్లోకి పేద ప్రజల న్యాయం చేయడం కోసం వచ్చా నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరిని కాపాడుకుంటా రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది రేపు జిల్లాల్లో ఉన్న రెండు పార్లమెంటు సీట్లు మనమే గెలుస్తున్నాం రాజగోపాల్ రెడ్డి అన్నది. నాది ఒకటే రోజు పుట్టినరోజు కావడం నా అదృష్టంగా భావిస్తున్న ఎవరు అదే పడకండి అందరినీ కాపాడుకఉంటా నిత్యం మన పార్టీ పైనే అసత్య ఆరోపణలు చేస్తున్నారు. వాటిని తిప్పి కొట్టాలి గడిచిన ఐదు సంవత్సరాలలో కూల్చివేతలు తప్ప ఏమి జరగలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరూ నా వారే, గంజాయి డ్రగ్స్ దందాలు బందు చేపిస్తా మాకు ఎవరూ శత్రువులు లేరు మన కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దగ్గరకు రండి న్యాయం వైపే ఉంటా నా జన్మదినం సందర్భంగా నేను నిర్ణయం తీసుకున్న ప్రతి మండల ఆఫీసులో కంప్లైంట్ బాక్స్‌ను ఏర్పాటు చేస్తా ప్రతి నెలకు దాన్ని ఓపెన్ చేసి పరిష్కారం చూపిస్తా నియోజవకర్గ ప్రజలకు ప్రమాద భీమా పథకం తెస్తా ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటంబానికి 10 లక్షలు ప్రమాదం భీమా వచేనచలా త్వరలో పథకం ప్రారంభిస్తా. నాకు ఈ ఆశ ఆలోచన లేదు ప్రజల సేవకే నా జీవితం అంకితం ధర్మారెడ్డి కాల్వ పనులు రెండు మిషన్లతో పని స్టార్ట్ చేసిన త్వరలో చివరి చెరువు నుండి నింపుకుంటూ వస్తా మన నియోజకవర్గానికి 6000 డబుల్ బెడ్ ఇండ్లను మంజూరు చేసుకున్నాం నగరికల్ పెద్ద చెరువును మినీ ట్యాంకును చేసుకుంఆం ప్రతి ఒక్కరికి శిరీష నమస్కరిస్తున్న నా చివరి రక్తపు బొట్టు వరకు నీతోనే నా ప్రయాణం ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మిర్యాలగూడ ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ టిపిసిసి మెనీ పోస్టులో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైరనమన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ కేతపల్లి ఎంపీపీ పేరుమల్ల శేఖర్ కేతేపల్లి పిఎసిఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి గాదగోని కొండయ్య నరేందర్ బోజ్జ సుందర్ శ్రీనివాస్ యాదవ్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ అన్ని మండలాలు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.





